నేటి దినపత్రిక
సూర్య
17వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
సోమవారం 4 డిసెంబర్ 2023 : పేజీలు 10

# నాకు సెక్యూరిటీ కల్పిస్తున్నారా లేదా

### -పోలీస్ స్టేషన్లో సంతకం చేసిన మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి..



**వల్లూరు మేజర్ న్యూస్:**బెయిల్ పై విడుదలైన మాజీ ఎమ్మెల్సీ పులివెందల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి జిల్లా కోర్టు ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రమైన వల్లూరు పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు, ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణంలో మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి మాట్లాడుతూ సంతకం చేసేందుకు వల్లూరు పోలీస్ స్టేషన్ కు తాను వస్తానని ప్రతి ఒక్కరికి తెలుసునన్నారు, తనకున్న ఇబ్బందుల వల్ల పోలీసు అధికారులు సెక్యూరిటీ కల్పిస్తున్నారా లేదా అనేది తెలపాలన్నారు, తనకు సెక్యూరిటీ ఇచ్చేది లేనిది ఇంతవరకు పోలీసులు తెలియజేయలేదు అన్నారు, బీటెక్ రవి వల్లూరు పోలీస్ స్టేషన్ చేరుకోవడంతో అక్కడికి వల్లూరు టిడిపి మండల అధ్యక్షులు లేబాక నాగేశ్వర రెడ్డి, నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# 25యేళ్లు ఎమ్మెల్యేగా వున్న ప్రొద్దుటూరును పట్టించుకోలేదు

### -వరదరాజుల రెడ్డిపై ఎమ్మెల్యే రాచమల్లు ధ్వజం



**ప్రొద్దుటూరు , మేజర్ న్యూస్ :** 25 ఏళ్లు ఎమ్మెల్యేగా వున్న వరదరాజుల రెడ్డి ప్రొద్దుటూరును పట్టించుకోలేదని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదివారం వైఎంఆర్ కాలనీలోని ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరదరాజుల రెడ్డి 25 సంవత్సరములు ఎమ్మెల్యేగా వుండి అభివృద్ధి చేయలేదన్నారు. మూడు నెలలలో ఎన్నికలు వస్తున్నాయని మాయమాటలు చెప్పి వరదరాజుల రెడ్డి ప్రజలను మోసం చేయలేదన్నారు. 30 సంవత్సరాల రాజకీయ పదవులలో కొనసాగి ప్రొద్దుటూరు నియోజకవర్గానికి ఏం చేశారని ప్రశ్నించారు. 83 సంవత్సరాల వయసులో గౌరవప్రదంగా కనిపిస్తున్న ఆయన వ్యక్తిత్వంలో మాత్రం ప్రజలకు మేలు చేయలేదని విమర్శించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఆయన చేసినమేలు ఏమీలేదని పదవి వ్యామోహం మాత్రమే వుందని

మిగతా 2లో

# కుదేలైన కె.పి ఉల్లి ధర

### - సిండికేట్ అయిన వ్యాపారస్తులు

### - 10 వేల నుంచి 4 వేలకు - ఆందోళనలో రైతన్నలు





**దువ్వూరు,మేజర్ న్యూస్ :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వై యస్ ఆర్ కడప, నంద్యాల,ప్రకాశం జిల్లాలో కొన్ని ప్రాంతాలలో మాత్రమే పండించే కేపీ ఉల్లి(కృష్ణాపురం ఉల్లిగడ్డలు) ధర వ్యాపారస్తులు ఒకేసారి తగ్గించడంతో ఆందోళన చెందుతున్న ఉల్లిరైతులు. రాష్ట్రంలో కెపి ఉల్లిగడ్డలు పండించే రైతులు ఆందోళన చెందుతున్నారు.గత నెల రోజుల క్రితం10 వేల రూపాయలు పైగా ఉండగా గత వారం రోజుల నుంచి వ్యాపారస్తులు సిండికేట్‌గా ఏర్పడి మార్కెట్లో రేటును 4వేల రూపాయలకు తగ్గించారు. దీంతో రైతన్నలు దిక్కు తోచక ఆందోళన చెందుతున్నారు. కే.పీ ఉల్లిగడ్డలను వై యస్ అర్ కడప జిల్లాలోని మైదుకూరు, దువ్వూరు, చాపాడు,కాజీపేట, పోరుమామిళ్ల, కలసపాడు, బి కోడూరు, బ్రహ్మంగారిమఠం,తొండూరు, పెండ్లిమర్రి, తదితర ప్రాంతాలలో పంటను సాగు చేస్తారు. అలాగే ప్రకాశం జిల్లాలోని కొమరోలు, గిద్దలూరు, మండలాలలో కె.పి ఉల్లి పంటను సాగు చేస్తారు.నంద్యాల జిల్లాలోని చాగలమర్రి ,ఆళ్లగడ్డ, రుద్రవరం ప్రాంతాలలో ఈ పంటను సాగుచేస్తారు. అయితే కె.పి. ఉల్లిగడ్డలు మనదేశంలో తినడానికి ఉపయోగించరు, ఇతర దేశాలలో ఔషధాలకు ఉపయోగిస్తుండటంతో వీటికి అక్కడ చాలా డిమాండ్ ఉన్నది. సింగపూర్, మలేషియా ,హాంకాంగ్, థాయిలాండ్ వంటిదేశాలలో కే.పీ ఉల్లిగడ్డలకు మంచి డిమాండ్ఉంది. ఆంధ్రప్రదేశ్ తర్వాత కర్ణాటక రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో ఈ పంటను సాగు చేస్తారు. అక్కడ రోజ్ గడ్డలని వారు పిలుస్తుంటారు. కే.పీ ఉల్లిగడ్డలు మైదుకూరు నుంచి చెన్నైకి లారీలలో తరలించి అక్కడ నుంచి బుట్టలలో గ్రేడింగ్ చేసి స్టీమర్ల ద్వారా ఇతర దేశాలకు ఎగుమతులు అవుతుంటాయి.ఈ ఉల్లిపాయలకు ఇతర దేశాల్లో మంచి డిమాండ్ ఉండడంతో మంచి రేట్లు ఉంటాయని రైతన్నలు తెలుపుతున్నారు. మైదుకూరు ప్రాంతంలోని వ్యాపారస్తులు గ్రూప్‌గా ఏర్పడి అందరూ (సిండికేట్‌గా) మాట్లాడుకుని ఒకేసారి 4 వేల రూపాయలకు ధరను తగ్గించారు అని ఉండి రైతులు వాపోతున్నారు. అయితే ఈ ఉల్లిగడ్డలు ఎగుమతి చేసినందువల కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు కమిషన్ ద్వారా మంచి ఆదాయం

మిగతా 2లో

## తులసిరెడ్డి ఇంటివద్ద అంబరాన్నంటిన

# కాంగ్రెస్ సంబరాలు





### -భారీగా తరలివచ్చిన పార్టీశ్రేణులు

### -మిఠాయిలు పంచి, బాణాసంచా పేల్చి నాయకుల సంతోషాలు



**వేంపల్లె మేజర్ న్యూస్:**తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించిందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ.. ఆదివారం వేంపల్లెలో తులసిరెడ్డి ఇంటి వద్ద కాంగ్రెస్ నాయకులు బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం హర్షణీయ మన్నారు. ఈ ఎన్నికల ఫలితం త్వరలో ఆంధ్రప్రదేశ్‌లో జరగబోవు అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలపై ప్రభావం చూపుతుందన్నారు. మొదటి నుండి కూడా రెండు తెలుగు రాష్ట్రాలు

మిగతా 2లో

## జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం తాత్కాలికంగా రద్దు

### -జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** ఈనెల 04న సోమవారం మిచౌంగ్ తుఫాన్ ప్రభావం అన్నమయ్య జిల్లా మీద ఉన్న నేపథ్యంలో జగనన్నకు చెబుదాం - స్పందన" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు ఈవిషయాన్ని గమనించి స్పందన ఫిర్యాదులను సమర్పించేందుకు. జిల్లా కలెక్టరేట్ కు రావద్దని జిల్లా కలెక్టర్ గిరీష ప్రకటనలో తెలిపారు.

## ఒంటిమిట్ట లో కాంగ్రెస్ పార్టీవిజయోత్సవ సంబరాలు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు జరుగుతున్న శుభ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు ఒంటిమిట్ట గ్రామంలో మెయిన్ సర్కిల్లో సోమిశెట్టి మనోహర్ బాబు రాజంపేట కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేషన్ సభ్యుడు మరియు పిసిసి డెలిగేట్ ఆధ్వర్యంలో టపాకాయలు, మిఠాయిలు పంచుకోవడం జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, ప్రజలు, తెలుగుదేశం అభిమానులు ప్రతి ఒక్కరూ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి బీటెక్ రవికి లేదు

### -వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ



**వేముల మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని విమర్శించే అర్హత బీటెక్ రవికి లేదని వేముల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చల్లా గంగాదేవి వెంకట నారాయణ అన్నారు. వేముల మండలం లోని స్థానిక వేముల లోని ఎంపీపీ కార్యాలయం నందు వేముల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చల్లా గంగాదేవి వెంకట నారాయణ ఆదివారం మాట్లాడుతూ దేశంలోనే ఏపీని అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. బీటెక్ రవి శనివారం విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రిపై వారి కుటుంబ సభ్యులపై లేనిపోని ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు . ముఖ్యంగా పులివెందుల ప్రాంతం అభివృద్ధి చేసిన ఘనత వైయస్ కుటుంబానికే చెందు తుంది అని అన్నారు. పులివెందులలో జగన్ రెడ్డిని ఓడిస్తానని బీటెక్ రవి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నాడని, రవి పులివెందులలో వాలంటరీ పైన పోటీ చేసి విజయం సాధించే దమ్ము నీకుందా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి, వైయస్ జగన్మోహన్ రెడ్డి లు రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేసిన కుటుంబంపై నీవు విమర్శలు చేయడం సరికాదన్నారు. ఒక కేసులో నిన్ను పోలీసులు అరెస్ట్ చేస్తే దానిని సీఎంపై మోపడం సిగ్గుచేటు అన్నారు. పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి నీకు కనపడలేదా? జెఎన్టియు , మెడికల్ కాలేజీ , పశు పరిశోధన సంస్థ, రింగ్ రోడ్లు, సీసీ రోడ్లు,అనేక సంస్థలు, పక్క గృహాలు అలాగే సిటీ ఫారెస్ట్ తో పాటు ఎన్నో గొప్ప కార్యక్రమలు నీకు కనపడలేద అని అన్నారు, రాష్ట్రంలో జగన్ ప్రజాదరణ చూసి ఓర్వలేకనే టిడిపి నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధి , పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి ఒక్కసారి చూడండి అని వారు తెలిపారు. ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి బీటెక్ రవికి లేదు అని అన్నారు.

## ఎద్దు దాడిలో తీవ్ర గాయాలు

**నిమ్మనపల్లె మేజర్ న్యూస్:** ఎద్దు దాడి చేయడంతో ఓ రైతు తీవ్రంగా గాయపడ్డాడు. నిమ్మనపల్లె మండలంలో ఆదివారం ఈ ఘటన జరిగింది. మండలంలోని రాచవేటివారిపల్లి పంచాయతీ



గొల్లపల్లికి చెందిన వెంకటప్ప కుమారుడు కదిరప్ప(44) రోజు మాదిరిగానే ఆదివారం పొలం వద్దకు కాడెద్దులను మేతకు తీసుకెళ్లాడు. అక్కడున్న పాడి ఆవుల కోసం ఎద్దు వెళుతుండగా అడ్డుకున్న కదిరప్పను ఎద్దు పొడిచింది. తీవ్రంగా గాయపడిన అతడిని మదనపల్లెకు తీసుకెళ్లారు.




## ఖుర్ఆన్ కంఠస్థ పోటీలు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీనివాస్ నగర్ లోని రేడియన్స్ స్కూల్ లొ యునైటెడ్ ఫోరం ఫర్ ఖురానిక్ స్టడీస్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఖుర్ఆన్ కంఠస్త పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 40మంది విద్యార్థులు పాల్గొన్నారని, అందులోనుండి నలుగురు గెలుపొందినట్లు ఆసంస్థ జిల్లా బాధ్యులు యన్.యస్. మొహిద్దీన్ తెలిపారు. కాంపిటీషన్ పాల్గొన్నటువంటి 30మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారని తెలిపారు.ఇక్కడ గెలుపొందిన వారు ఫిబ్రవరి 11 విజయవాడలో జరిగే ఫైనల్ లొ పాల్గొంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో సంస్థ యొక్క రాష్ట్ర బాధ్యులు మౌలాన ఆమీన్ ఉమ్రి, మౌలాన అబ్దుల్ అలీమ్ ఉమ్రి, విద్యార్థుల తల్లిదండ్రులు, గురువులు తదితరులు పాల్గొన్నారు.

## కుదేలైన కె.పి ఉల్లి ధర

**(మొదటి పేజీ తరువాయి)**వస్తుంది. కానీ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదు. గతంలో కొన్ని దపాలు మార్కెట్ ఏర్పాటు చేశారు. అయితే గత రెండు రోజుల క్రితం రేటు ఎక్కువ ఉండడంతో రైతులు కూడా మార్కెట్ యార్డ్ కావాలని దృష్టి పెట్టలేదు, రైతులు కూడా మార్కెట్ కావాలని డిమాండ్ చేయలేదు. అయితే వ్యాపారస్తులంతా సిండికేట్ గా ఏర్పడి ఒకేసారి రేటు తగ్గించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దువ్వూరు మండలంలోని నీలాపురం, దాసరి పల్లె, బాలయపల్లె, మదిరేపల్లె, చిన్న సింగన పల్లె, చల్లభాసాయపల్లె, మూడిండ్ల పల్లె,గడిపాడు, తదితర గ్రామాలలో 1800 ఎకరాలు దువ్వూరు మండలంలో కె పి ఉల్లి పంట సాగు చేశారు. అలాగే ప్రస్తుతము 3000 నుంచి 4000 వరకు కొనుగోలు చేస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. రైతుల వద్ద నుంచి క్వింటాలు 102 కె.జిలు తూకం వేసుకోవాల్సి ఉండగా వ్యాపారస్తులు 115 కేజీలు ఉల్లి గడ్డలు తీసుకుని, మరల దోపిడీ రూపంలో 20 టిక్కీలకు1టిక్కీ అదనంగా అన్యాయంగా తీసుకుంటున్నారని రైతన్నలు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా కృష్ణాపురం ఉల్లిగడ్డలు రైతులను కొద్ది రోజులు నవ్వుతూ, మరికొద్ది రోజులు ఏడిపిస్తూ ధరలు ఉంటాయని రైతులు చెబుతున్నారు. నాలుగు రోజులు క్రితం శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డిని దువ్వూరులో కలిసి ఉల్లి రైతుల సమస్యల గురించి తెలుపుకొని మార్ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని తెలిపారు.అలాగే ఉల్లి రైతులు ఆదివారం మైదుకూరులో పార్లమెంటు సభ్యులు అవినాష్ రెడ్డిని కలిసి ఉల్లి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని విన్నవించుకున్నారు. అవినాష్ రెడ్డిని కె.పిఉల్లి కొనుగోలు కేంద్రం ఏర్పాటు విషయాన్ని జిల్లా అధికార దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అలాగే రైతులు ఈ వారంలో వ్యవసాయ ఉద్యానవని శాఖ మంత్రిని, సంబంధిత శాఖ అధికారులను కలుసుకోనున్నట్లు దువ్వూరు

## 25యేళ్లు ఎమ్మెల్యేగా వున్న ప్రొద్దుటూరును పట్టించుకోలేదు

**(మొదటి పేజీ తరువాయి)**అన్నాడు. పొద్దుటూరు ప్రజలకు నీరు అందిస్తామని చెప్పి మాట తప్పారని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పెన్నా బ్రిడ్జి, వీధులు వెడల్పు చేశారా, అభివృద్ధి చేయాలని తలంపు చిత్తశుద్ధి వరదరాజు రెడ్డికి లేదని ఆయన వెల్లడించారు. ప్రొద్దుటూరు ప్రజల హృదయాలలో వరదరాజులు రెడ్డికి అభివృద్ధి నిరోధకుడుగా పేరు ఉందని అన్నారు. ఎన్నికలలో వరదరాజు రెడ్డికి టికెట్ ఇవ్వాలని ఆయనకు ప్రజలే బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు.

## తులసిరెడ్డి ఇంటి వద్ద కాంగ్రెస్ సంబరాలు

**(మొదటి పేజీ తరువాయి)** నెహ్రూ కుటుంబానికి, కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలన్నారు. గత వైభవం రెండు తెలుగు రాష్ట్రాల్లో తిరిగి వస్తుందని, చరిత్ర పునరావృతం అవుతుందని తులసిరెడ్డి అన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీని ఓడించి, కేసీఆర్‌ను దించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినట్టే రాబోవు ఎన్నికల్లో వైకాపా పార్టీని ఓడించి, ముఖ్యమంత్రి పదవి నుంచి జగన్ ను దించి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఇందిరమ్మ రాజ్యం వస్తుందని, అధికారంలోకి వచ్చిన వెంటనే 6 సూత్రాల కార్యక్రమాన్ని అమలు చేస్తామన్నారు. నరసింహరెడ్డి, రామకృష్ణ, చెన్నకేశవ, అమర్నాథరెడ్డి, ఉత్తన్న, సుబ్బరాయుడు, వినయ్, బద్రీ, రాఘవయ్య, సుబ్బరాయుడు, రవి, మాస్, వెంకటేష్ తదితర కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## పెన్నా నది తీరంలోని లక్షార్చన మహోత్సవం

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** స్థానిక రూరల్ పరిధిలో ఎర్రగుంట్ల రోడ్డులో ఉన్న పెన్నానది తీరంలోని శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో ఆదివారం అయ్యప్ప స్వామి లక్షార్చన మహోత్సవాన్ని కమనీయంగా నిర్వహించారు. ఉదయం స్వామి ఉత్సవమూర్తికి విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. గణపతి, సుబ్రమణ్య, అయ్యప్ప, వెంకటేశ్వర హోమాలను వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించి పూర్ణాహుతిని సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో గణపతి, అయ్యప్పస్వామి, లక్ష్మీదేవి ఉత్సవ మూర్తులను సుందరమైన సెట్టింగ్లలో కొలువుదీర్చారు. 1500 మంది పైగా అయ్యప్పస్వామి దీక్షదారులు లక్షార్చన మహోత్సవంలో పాల్గొని పసుపు, కుంకుమ, పూలు, భస్మం, పూజా ద్రవ్యాలతో లక్షసార్లు స్వామివారిని మనసారా అర్చించి శరణు వేడారు. దీక్షదారులు చేసిన





లక్షార్చన పూజా ద్రవ్యాలను అయ్యప్ప స్వామి చెంత ఉంచారు. అయ్యప్పస్వామి మూల విరాట్కు భస్మాభిషేకం, గంధాభిషేకం, నెయ్యాభిషేకం, కుంకుమాభిషేకం, గో క్షీరాభిషేకం వంటి అభిషేకాలు చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ ప్రధానార్చకుడు నాగేంద్రశర్మ కలశాన్ని తలమీద ఉంచుకుని శరణుఘోషల మధ్య పదునెట్టాంబడిని ఎక్కి స్వామికి విభూధితో అభిషేకం చేశారు. అలాగే అయ్యప్పస్వామి ఉత్సవ మూర్తికి ఘనంగా రథోత్సవాన్ని నిర్వహించారు. లక్షార్చన సందర్భంగా దాదాపు 35వేల మంది పైగా భక్తులకు స్వామి అయ్యప్ప సేవా సంఘం వారు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా స్వామి అయ్యప్ప సేవా సంఘం ప్రతినిధులు, దీక్షదారులు, పోలీసులు, ఆర్సీపీఈ విద్యార్థులు, వలెంటీర్లు సేవలందించారు. అలాగే మరకతలింగానికి, ద్వాదశ జ్యోతిర్లింగాలకు, అష్టాదశ శక్తిపీఠాలకు, నవరత్నలింగానికి. జలలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో పెన్నా ఏటి తీరం కిటకిటలాడింది. స్వామి అయ్యప్ప సేవా సంఘం అధ్యక్షుడు నామా రమేష్బాబు, ఉపాధ్యక్షుడు వి.ఎస్. మనోహర్, కార్యదర్శి విఏ. పద్మనాభయ్య, కోశాధికారి టి. వినోద్కుమార్, నామా వాసు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలంలో ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో మారుమూల గ్రామాలలో అక్కడికక్కడే వైద్య సేవలు అందిస్తుండగా అక్కడ పరిష్కారం కాని వైద్య సమస్యలు ఆయుష్మాన్ భవ ద్వారా పేద ప్రజలకు వారధిలా నిలిచిందని, సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భవ కార్యక్రమానికి ఊహించని స్థాయిలో స్పందన వస్తున్నట్లు మెడికల్ ఆఫీసర్ వెంకట రామయ్య తెలిపారు. సామాజిక ఆరోగ్య కేంద్రం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సహకారంతో ఆసుపత్రి స్థాయి పెరిగి భవిష్యత్తులో మహిళలకు, పిల్లలకు ఇక్కడే కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడం చాలా సులువుతుందన్నారు. ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేసి ప్రతి నిరుపేద రోగి ప్రభుత్వ ఆసుపత్రిలోనే రూపాయి ఖర్చు లేకుండా మెరుగైన వైద్యం అందించిన నాడే మా వైద్య వృత్తికి సార్ధకమన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో నాతోపాటు సహచర డాక్టర్లు, నర్సులు, వైద్య సిబ్బంది సమిష్టిగా కృషి చేస్తున్నారని ఈ సేవలు రోగులకు ఇలాగే అందిస్తామని తెలిపారు.

## ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ ఎన్నిక




**అట్లూరు, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంక్షేమ సేవా సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశం కడప నందు జరిగింది ఈ సమావేశంలో కడపజిల్లా ఉపాధ్యక్షులుగా అట్లూరు మండలంకు చెందిన గాలిశెట్టి భాస్కర్, కోశాధికారిగా పోలు రామ్మోహన్ లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లిపోగు నాగేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముద్ది ఈశ్వరయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

సంజీవరాయ స్వామి సేవకుడిని....

## రథశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రాచమల్లు

**-17న ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ**

**-24న హనుమత్ వ్రతానికి ఏర్పాట్లు..**



**రాజుపాళెంమేజర్ న్యూస్:** రాజుల కాలంలో నిర్మించిన వెల్లాల సంజీవరాయ స్వామి ఆలయాన్ని పునర్నిర్మాణానికి ఈనెల 17న భూమి పూజ నిర్వహిస్తున్నట్లు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం దాత సహకారంతో నిర్మించిన రథశాలను ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ సంజీవరాయ స్వామి సంకల్పంతో 3.55 కోట్ల రూపాయల దేవాదాయశాఖ సిజిఎఫ్ నిధులతో ఆలయ పునర్నిర్మాణం చేపడతామన్నారు. అలాగే ఈనెల 24న ఆదివారం వెల్లాల పుణ్యక్షేత్రంలో హనుమత్ వ్రతాన్ని నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు అదేరోజు హోమం అన్నదానం సాయంత్రం 5.గంటలకు ఒంటె వాహనంపై సంజీవరాయ స్వామి ఊరేగింపు కార్యక్రమం రాత్రి రెండు తెలుగు ఉభయ రాష్ట్రాల తళా భజన పోటీలు ఉంటాయన్నారు. అనాదిగా వస్తున్న సాంప్రదాయాలను కొనసాగించే విధంగా ఈ కార్యక్రమాలను చేపడుతున్నట్టు తెలిపారు

**దాతను అభినందించిన ఎమ్మెల్యే రాచమల్లు**

పుణ్యక్షేత్రమైన వెల్లాలలో కొత్తగా తయారు చేయించిన రథం కోసం దాత కె.వి.ఆర్ కన్ స్ట్రక్షన్ అధినేత కానాల వెంకటరామిరెడ్డి 16 లక్షలతో నిర్మించిన రథశాలను ప్రొద్దుటూరు శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ముందుగా వేద పండితులు ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యే రాచమల్లుకు ఘన స్వాగతం పలికారు. శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు అర్చకులు స్వామివారి శేష వస్త్రంతో ఎమ్మెల్యేను సన్మానించారు. రథశాల ప్రారంభించిన అనంతరం అక్కడ పూజలు నిర్వహించారు. గతంలో ఉన్న రథం శిథిలావస్థకు చేరుకోవడంతో నూతనంగా 30 అడుగుల ఎత్తుతో కొత్త రథాన్ని అత్యంత అద్భుతంగా తయారు చేయించారు. పూజా కార్యక్రమాలు అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగానే రథశాలలో రథన్ని ఉంచారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కె.వి.ఆర్ కన్ స్ట్రక్షన్ అధినేత కుమారుడు కానాల ఇందూధర్ రెడ్డికి ఎమ్మెల్యే రాచమల్లు శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ రథశాలను నిర్మాణాని సహకారం అందించిన కానాల బలరామిరెడ్డి ఆయన సతీమణి ఆలయ చైర్మన్ కానాల విజయలక్ష్మి ని ఎమ్మెల్యే రాచమల్లు ప్రత్యేకంగా ప్రశంసించారు. దాత ముందుకు వచ్చి రథశాలను నిర్మించడం స్వామివారికి సేవ చేయడమేనని అన్నారు ఈ ప్రారంభోత్సవం అనంతరం వెల్లాల గ్రామం రోడ్డు దగ్గర ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఎమ్మెల్యే రాచమల్లు ఆధ్వర్యంలో జడ్పిటిసి సభ్యురాలు జి రెడ్డి అంజనికుమారి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలియ కార్పొరేషన్ చైర్మన్ జింకా విజయలక్ష్మి, ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి , ఇంచార్జి ఎంపిపి నారాయణరెడ్డి,మండల వైసీపీ కన్వీనర్ గుద్దేటి రాజారాంరెడ్డి, సచివాలయం కన్వీనర్ వెలవలి శేఖర్ రెడ్డి ,గోపాయ పల్లె సర్పంచు జి రెడ్డి గోవర్ధన్ రెడ్డి, మండల వైసీపీ నాయకులు మధుసూదన్ రెడ్డి చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పడకేసిన పర్యవేక్షణ అధికారులు

**-భారీ వర్షం సూచన ,భయాందోళనలో ప్రజలు,**

**తెరుచుకొని సాగునీటి శాఖ కార్యాలయము**



**చిట్వేలి మేజర్ న్యూస్:**అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల సాగునీటి శాఖ కార్యాలయ అధికారుల పరిస్థితి సమర్ధవంతంగా లేదని ప్రజలకు అందుబాటులో లేక పోతున్నారని కార్యాలయమే. తెలుసుకోవడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం ప్రభుత్వ అధికారులకు 5 రోజులపాటు ఎలాంటి సెలవులు మంజూరు చేయకుండా కచ్చితంగా అందరూ మండల అధికారులు అందుబాటులో ఉండాలని సీరియస్‌గా హెచ్చరిస్తుంటే సాగునీటి శాఖ అధికారులు మాత్రం కనీసం కార్యాలయానికి కూడా రావడం లేదని వారు నిర్లక్ష్యం పరాకాష్ట అనిప్రజలు చర్చించుకుంటున్నారు భారీవర్ష సూచన నేపథ్యంలో మండలంలో ఉన్న చెరువులపై స్థితిగతులు తెలుసుకోవాల్సిన అధికారులు చెరువులు ప్రదేశాని కన్నెత్తి కూడా చూడకుండా కార్యాలయాలకు కూడా రాకుండా వారి ముఖ్య అధికారి కార్యాలయంలోనే ఉండడం బాధాకరమని చిట్వేలలో అతిపెద్ద చెరువు అయిన ఎల్లమ్మరాజు చెరువు కింద అనేక గ్రామాలు ఉన్నాయని వర్షాకాలం ప్రారంభమయ్యే నాటికి అధికారులు అక్కడ ప్రదేశాలను చూసి వాటిని నిరంతరం పర్యవేక్షిస్తూ అన్ని విధాలా సరిచూసుకోవాలని అలా చేయలేని పక్షంలో ఒకవేళ భారీ వర్షాలకు చెరువులు నిండితే ప్రమాదవ సేతు ఏదైనా జరిగితే పంట నష్టం కాకుండా ప్రాణనష్టం కూడా సంభవిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు ఎల్లమ్మరాజు చెరువు కాకుండా నాగవరము ,నగిరిపాడు, రాజు గుంట, మాలమరపురము ,దేవ మాచపల్లి ,అలుగు వంక,దేవ మాచుపల్లి ఇలా అనేక రకాల ట్యాంకులు మన మండలంలో ఉంటే సాగునీటి శాఖ అధికారులు వాటిపైన పూర్తిగా పర్యవేక్షణ నిలిపివేయడం తీవ్ర విమర్శలకు తాగిస్తుంది ముఖ్యంగా ఎల్లమ్మరాజు చెరువు గొట్టిమనకోన రిజర్వేయర్లను భారీ వర్షాలు సంభవించినప్పుడు ప్రతినిత్యము పర్యవేక్షించవలసిన బాధ్యత అధికారుల పైన ఉంటుంది ఎందుకంటే ఒకవేళ ఏదైనా ప్రమాదం సంభవిస్తే చెరువుల దిగువ అనేక గ్రామాలు ఉండడం వలన ఆస్తి నష్టం కాకుండా ప్రాణ నష్టం జరిగే అవకాశం కూడా ఉంది కాబట్టి వర్షాకాలం ఈ చెరువులను అనిత్యం పర్యవేక్షించాలి అలా జరగడం లేదని ప్రభుత్వానికి ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు తక్షణమే ఇరిగేషన్ శాఖ కార్యాలయాన్ని తెరిపించి అందుబాటులో సాగునీటిఅధికారి ఉండాలని ప్రజలు కోరుచున్నారు.

## ముగిసిన పరిశుద్ధ పరిపౌలు పరి పేతురు దేవాలయ వార్షికోత్సవ వేడుకలు




**కలసపాడు మేజర్ న్యూస్:** కడప ప్రకాశం జిల్లాల సరిహద్దుల లోని కలసపాడు మండల కేంద్రం నందు తెల్ల దొరలచే 136 సంవత్సరాల క్రితం నిర్మింపబడిన పరిశుద్ధ దేవాలయాన్ని ప్రతి సంవత్సరం డిసెంబర్ 2,3 తేదీలలో వార్షికోత్సవాలు నిర్వహిస్తారు అందులో భాగంగా ఈ ఏడాది శుక్రవారం రాత్రి అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా నంద్యాల డయాసిస్ కమిషనర్ రైట్ రెవరెండ్ డాక్టర్ పి ఐజాక్ వరప్రసాద్ గారిని కలసపాడు పట్టణంలో పురవీధుల గుండా ఘనంగా ఊరేగింపుతో పరిశుద్ధ పేతురు, పరిశుద్ధ పౌలు(ఎస్‌పీజీ), (సిఎస్ఐ) దేవాలయం. వరకు బాణాసంచ కాలుస్తూ ఊరేగింపుగా స్వాగతం పలికారు. ప్రశాంతమైన వాతావరణం, ప్రక్కనగలగలా ప్రవహించే ఎగువ సగిలేరునది. నూతనంగా నిర్మించిన తెలుగుగంగ కాలువ'అక్విడేట్'సందర్శకులను యిట్టే ఆకట్టుకొనే పురాతన ఇటుక కట్టడం ఈ ఆలయం యొక్క ప్రత్యేకత .ఈ సందర్భంగాబిషప్ గారు మాట్లాడుతూ ప్రతి మానవుడు దేవుణ్ణి భక్తి భావాలతో ఆరాధించే ఈ దేవాలయమని ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ ప్రాంతానికే తలమాణికమని, దేవునిదీవెనలు అయన కృపా మహాదైశ్వర్యం పొందాల ఈ దేవాలయం లో ప్రతి సంవత్సరము డిసెంబర్ నెల 2, 3తేదీలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తిరునాళ్ళు జరుగుతుంటాయని.ఈ ప్రతిష్ట పండుగకు భక్తులు, గురువులు ప్రజలు వేలాదిగా తరలి రావడం ఈ విశిష్ట ఆలయంలో జరుగుతున్న దైవప్రార్థనలు, దైవవర్తమానం లను అయన పరిశీలించి ప్రజలందరి కీ దేవుని వాక్యము ద్వార ఆశీర్వాద దీవెనలు అందించారు. అందరూ పాల్గొని దైవకృపలో ఆత్మీయ మేలులు పొందాలని చర్చి పాస్టర్ రెవ పిఏ వర ప్రసాద్ రావు,రెవరెండ్ సంజయ్ మధు, రెవరెండ్ గాబ్రియేల్ మరియు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మైదుకూరు డిఎస్పి మురళిగౌడ్ ఆధ్వర్యంలో పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి గట్టి భద్రతా ఏర్పాట్లుచేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ డిపార్ట్మెంట్ వారు పటిష్టంగా బందోబస్తు నిర్వహించారని వారికి వైద్య సౌకర్యం అందించిన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి సిబ్బందికి,హృదయపూర్వక అభినందనలు తెలిపుతున్నామని పాస్టర్ రెవరెండ్ డాక్టర్ పిఏ వరప్రసాద్ సి ఎస్ఐ చర్చి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు.

---

## జగన్ పాలన నచ్చక టిడిపిలోకి వలసలు

**- టిడిపి ఇంఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి**



**వేంపల్లె మేజర్ న్యూస్:** రాష్ట్రంలో పిచ్చి తుగ్లక్ లాగ జగన్ పాలన ఉండడంతో వైకాపా నుండి టిడిపిలోకి వలసలు వస్తున్నారని పులివెందుల టిడిపి ఇన్ చార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బక్కన్నగారిపల్లెలో టిడిపి నాయకుడు గణేష్ నాయక్ ఆధ్వర్యంలో బాబు షూరిటి భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పులివెందుల టిడిపి ఇన్ చార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి హాజరైనారు. ఈనేపథ్యంలో బక్కన్నగారిపల్లె గ్రామానికి చెందిన గువ్వల నాగ సుబ్బయ్య, మురళి, సుధాకర్, దుపాటి మహేష్, కఠమయ్య, శ్రీరాములు నాయక్, రవి కుమార్, చిన్న బాబు, బండి ప్రసాద్, మహేంద్ర, అనందుల్లా, బక్క మల్లయ్య, రాజగోపాల్ తో పాటు మరి కుటుంబాలు టిడిపి పార్టీలోకి చేరడంతో బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి వారందరికి టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సొంత నియోజకవర్గమైన బక్కన్నగారిపల్లెలో వైకాపా నుండి టిడిపిలోకి 20 కుటుంబాలు చేరినట్లు చెప్పారు. వైకాపా ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నట్లు చెప్పారు. పులివెందుల నియోజకవర్గంలో వైకాపా పట్ల ప్రజల్లో వ్యతిరేకత చాల ఉందని చెప్పారు. చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రం అభివృద్ధి పథకంలో నడుస్తుందనే భావన ప్రజల్లో నెలకొందని చెప్పారు. టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల కోరిక మేరకు సెల్ టవర్ వేస్తానని బిటెక్ హామీ ఇచ్చారు. రాజకీయంగా ఇతర పార్టీలు ముందుకు రాకుండదనే ఉద్దేశంతో కక్ష రాజకీయాలు చేయడంతో పాటు కేసులు పెట్టుతున్నారని చెప్పారు. ఎన్ని కేసులు పెట్టిన టిడిపి నాయకులు, కార్యకర్తలు భయపడ్డారని చెప్పారు. పులివెందులలో టిడిపి జెండా ఎగుర వేసే విధంగా ప్రతి కార్యకర్త, నాయకుడు సైనికుడిగా పని చేయాలని కోరారు. రఘునాథ్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్, మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి, మైనార్టీ నాయకుడు నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, ఎస్పీ జయచంద్రారెడ్డి, ఆర్ వి రమేష్, వెంకట సుబ్బారెడ్డి, అబ్దుల్, మడక శ్రీనివాసులు, డక్కా రమేష్, మహమ్మద్ ఇనాయతుల్లా,నామ వేమకుమార్ పాపిరెడ్డి ఈశ్వరయ్యతో పాటు టిడిపి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అంధులు కాదు - లూయి బ్రెయిలీ వారసులు

**- ఆర్‌సిడిఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి**



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** అంతర్జాతీయ వికలాంగుల వారోత్సవాల్లో భాగంగా నేడు పులివెందుల పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో గల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో వికలాంగుల నెట్వర్క్ అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వికలాంగుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సురేంద్రారెడ్డి తదితరులు లూయిా బ్రెయిల్ , హెలెన్ కెల్లర్ చిత్రపటాలకు పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం దివ్యాంగులకు వికలాంగుల సంక్షేమ శాఖ వారు అందజేసిన కృత్రిమ అవయవాలు, పోలియో క్యాలిపర్స్ , డిజిటల్ శ్రవణ యంత్రాలు , అందుల చేతి కర్రలు, స్క్రీన్ రీడర్ మొబైల్ ఫోన్లు పంపిణీ చేశారు. తదనంతరం దివ్యాంగులకు ఆర్సిడిఎస్ నాయకులు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి ఆర్ వెంకటసుబ్బయ్య, సంయుక్త కార్యదర్శి సునీల్, ఆర్ సి డి ఎస్ యూత్ కన్వీనర్, 19 వ వార్డు కౌన్సిలర్ జగదీశ్వర్ రెడ్డి, శివ, శంకర్ రెడ్డి వికలాంగుల నెట్వర్క్ కార్యవర్గ సభ్యులు గంగయ్య, బషీర్, జగదీష్, వినయ్, రాజు, డేవిడ్ పాల్గొన్నారు.

## నీటి ప్రవాహాల వద్ద భక్తులు జాగ్రత్త పాటించాలి



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్:** నామాల గుండు శ్రీ సిద్ధ లింగేశ్వర స్వామి ఆలయ సమీపంలో మద్దిలేటి వాగు ప్రవాహం ఉంది. కార్తీక సోమవారం లో నదులు బావులు కుంటలు చెరువులు వాగులు సముద్రాలలో స్నానం చేస్తారు. ఏవీ అందుబాటులో ఉంటే అక్కడ స్నానం చేస్తే మంచిదని పురాణాలలో పేర్కొనడం జరిగింది. మన పులివెందుల ప్రాంత పట్టణ ప్రజలకు శ్రీ నామాలగుండు సిద్దలింగేశ్వర స్వామి వద్ద ప్రవహిస్తున్న వాగు కార్తీక సోమవారం స్నానానికి ఎంతో ఉపయోగంగా ఉంది. అయితే ఇక్కడ ప్రమాదకరమైన ఊబి ఉన్నది. భక్తులు జాగ్రత్తగా ఉండాలని ఆలయ నిర్వహణ కార్యవర్గం కోరుతున్నారు. శ్రీ సిద్ధ లింగేశ్వర స్వామి ఆలయం వద్ద కార్తిక మూడవ సోమవారం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు లక్ష్మీనారాయణ తెలిపారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు నమోదు చేసుకోవాలి



**పులివెందుల మేజర్ న్యూస్:** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ పేరున ఓటును నమోదు చేసుకోవాలని పులివెందుల 22వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ భార్గవి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం వార్డు పరిధిలోని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడుతూ డిసెంబర్ 2 శనివారం మరియు డిసెంబర్ 3 ఆదివారం ఓటరు నమోదు క్యాంపు ప్రతి సచివాలయంలో నిర్వహించడం జరుగుతున్నదని, కొత్త ఓటర్ నమోదు ప్రక్రియ మరియు చనిపోయిన వారి పేర్లు వలస వెళ్లిన వారి పేర్లను తొలగించడంతోపాటు కొత్త ఓటు హక్కు కోసం దరఖాస్తు 2024 జనవరి 1వ తేదీ కి 18 సంవత్సరాలు కలిగిన వారు కూడా అప్లై చేసుకోవచ్చునని ఓటరు నమోదు కి ఇది చివరి అవకాశం అని జనవరి లో ఫైనల్ లిస్ట్ 2024 విడుదల కావడం జరుగుతుందని వార్డు ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వైకాపా నాయకులు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు

## గుర్తుతెలియని వృద్ధుడు మృతి

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**మదనపల్లి వారపు సంతలో గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెందడం ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించి రెండవ పట్టణ ఎస్ఐ ఇనయ తుల్లా, ఏఎస్ఐ రమణ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. సుమారు 63 సంవత్సరాల వయసున్న గుర్తుతెలియని వృద్ధుడు వారపు సంతలో గత కొంతకాలంగా ఉంటున్నట్లు స్థానికులు తెలిపారని చెప్పారు. బెంగళూరు బస్టాండు మల్లికార్జున సర్కిల్ తదితర



ప్రాంతాలలో కూలి పని చేసుకుని జీవనం సాగించేవాడని తెలిపారు. ఈ క్రమంలో చనిపోయి వారపు సంతలోని ట్యాంకు వద్ద ఆదివారం ఉదయం కురుస్తున్న వర్షానికి తడుస్తుండడాన్ని గుర్తించిన స్థానికులు సమాచారం అందించడంతో వెళ్లి పరిశీలించి మృతదేహానికి పంచనామా నిర్వహించామన్నారు. గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందడం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వారు పేర్కొన్నారు.

# రైతు సమస్యలపై పెండింగ్ నీటి ప్రాజెక్టులపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్లక్ష్యం

**- రైతు నాయకులు ఏవి రమణ**



**మైదుకూరు మేజర్ న్యూస్:**రైతు సమస్యలపై పెండింగ్ నీటి ప్రాజెక్టులపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్లక్ష్యం. రైతు నాయకులు ఏ వి రమణరైతుల సమస్యలపై పెండింగ్ నీటి ప్రాజెక్టులపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం చాలా అన్యాయమని రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షులు ఏవి .రమణ అన్నారు. ఈరోజు రైతు సేవా సమితి సభ్యులతో కలిసి మైదుకూరు మండలం వనిపెంట ప్రాంతంలో తెలుగు గంగ పంట కాలువలను పరిశీలించిన రమణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ విడిపోయినప్పుడు నుంచి గత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గానీ ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గాని రైతులకు సహాయం చేయడంలో గాని పెండింగ్ నీటి ప్రాజెక్టులు పూర్తి కోసం నిధులు కేటాయించడంలో గాని చాలా దారుణంగా ఉందని గత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు పారిశ్రామికవేత్తలకు చేయూతనిచ్చి వ్యవసాయం దండగ అని రైతును నిర్లక్ష్యం చేస్తే ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు కులాల పేరుతో సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించి రైతునునిర్లక్ష్యం చేస్తున్నాడని కేవలం రైతు భరోసా పేరుతో రాష్ట్ర ప్రభుత్వ వాటా 7500 కేటాయిస్తూ రైతుకు కూడా మేలు చేస్తున్నానని అంటున్నాడని అలాగే రాష్ట్రం విడిపోయిన తర్వాత శ్రీశైలం నీటి విషయంలో రెండు రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతుండగా గత తెలంగాణ ఎన్నికల కోసం కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం తమ రాజకీయ అవసరాల కోసం చీకటి చట్టాన్ని తీసుకొచ్చి రాయలసీమ రైతాంగానికి అన్యాయం చేస్తే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చిన్న మాట కూడా రైతుల పక్షాన మాట్లాడలేదని భవిష్యత్తులో శ్రీశైలం నుంచి వచ్చే నీటి ద్వారా కడప జిల్లాలో ఆయకట్టు ప్రాజెక్టులైన కేసీ కెనాల్, తెలుగు గంగ లాంటి ప్రాజెక్టుల రైతులకు రాజోలి, జోలద రాశి ప్రాజెక్టులు పూర్తి చేసుకుంటేనే రైతులకు నీరు అందుతుందని కావున కేసి. కెనాల్, తెలుగు గంగ ఆయకట్టు రైతులు రాజకీయాలకతీతంగా ఉద్యమించి పై రెండు ప్రాజెక్టుల పూర్తికోసం పోరాడాలని రైతు సేవా సమితి రైతులను కోరుతున్నది. కడప జిల్లా వాసి ముఖ్యమంత్రి అయి ఉండి కూడా కడప జిల్లా మొత్తం కరువుతో రైతులు ఇబ్బందులు పడితే రైతులకు ముఖ్యమంత్రి కరువుజిల్లాగా ప్రకటించకుండా అన్యాయం చేశాడని, రైతులపక్షాన కరువు విషయంపై ఉద్యమించాల్సిన ప్రతిపక్ష తెలుగు దేశం పార్టీ ఉద్యమించకపోవడం చూస్తే రైతులపై పాలకుల విధానం ఏ విధంగా ఉందో అర్థమవుతుందని ఇటువంటి పరిస్థితులలో రైతులు తమ సమస్యలపై తమ హక్కుల కోసం ఉద్యమించాలని వైయస్సార్ కడప జిల్లా రైతు సేవా సమితి రైతులను కోరుతున్నది. ఈ కార్యక్రమం లో రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి .రమణతోపాటు నియోజకవర్గ కార్యదర్శి మాడిశెట్టి సహదేవుడు, మండల్ నాయకులు నాను బాల శివయ్య, ఆవులనాగేష్ ,పోలయ్య ఎస్బి శేఖర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

**- ఎంపీడీవో శంకరయ్య...**



**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శంకరయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర ఆదివారం బి. కొత్తకోట మండలం లోని బయ్యప్పగారి పల్లి, నాయన బావి, గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం ద్వారా జరిగిన అభివృద్ధి, ప్రజలకు అందిన సంక్షేమం, వాటి లబ్ధి గురించి వివరించారు. విద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రామచంద్ర యాదవ్, ఎంఈఓ రెడ్డి శేఖర్, హౌసింగ్ డీఈ శ్రీహరి, ఎంపీటీసీ రామసుబ్బారెడ్డి, హౌసింగ్ ఏఈ లావణ్య, పీఆర్ ఏ ఈ రజిని, సర్పంచులు, వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు టిడిపి అభ్యర్థి నేనే : మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** 2024 ఎన్నికలలో ప్రొద్దుటూరు టిడిపి అభ్యర్థిగా తానే పోటీ చేయబోతున్నానని కడప పార్లమెంటరీ టిడిపి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం వైఎంఆర్ కాలనీలోని మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి ఆఫీస్ లో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అభ్యర్థులను పదేపదే మార్చాలని చెప్పేవారని, అభ్యర్థులను మార్చడం వల్ల ఓటమిపాలవుతున్నారని అందుకే గతంలో ఉన్నవారే అభ్యర్థులుగా ఉండాలని చంద్రబాబు నాయుడు ప్రస్తుతం తెలిపారని వివరించారు. వరుసగా వేరే వారికి టికెట్ ఇవ్వడం వల్ల వారు ఓడిపోతున్నారని తనకు ఇచ్చి ఉంటే కచ్చితంగా గెలిచి ఉండేవాడినని తెలిపారు. త్యాగం చేయడానికి తనకంటే గొప్పవారు ఎవరు పార్టీలో లేరని వివరించారు. పార్టీలో లేనివారు కూడా తిరిగి టికెట్ నాకేనని చెప్పుకుంటున్నారని విమర్శించారు.

# ఫాదర్ దేవదాసుకు ఘన స్వాగతం

**వల్లూరు మేజర్ న్యూస్ :** కడప బిసఫ్ హౌస్ కోశాధికారి, ఫాదర్ దేవదాసుకు ఆదివారం వల్లూరులో భక్తులు ఘనంగా స్వాగతం పలికారు. బాల యేసు చర్చికి వచ్చారు. వల్లూరు మండలం బాలుగారి పల్లెకు చెందిన దేవదాసు 2009 డిసెంబర్ మూడో తేదీన అభిషక్తులై మైదుకూరు, మరియాపురం, బద్వేల్ చిత్తూరు చర్చిలలో పనిచేస్తూ రెండు





నంవత్సరాల పాటు బెంగళూరులో ఫిలాసఫీస్ చదివి అనంతరం బి కోడూరులో పని చేసిన ఆయన ప్రస్తుతం కడపలోని బిస్అప్ కోశాధికారిగా పని చేస్తున్నారు, 14 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వల్లూరు లోని బాల యేసు చర్చిలో దివ్య పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా బాల యేసు చర్చి గురువు శరత్ మాట్లాడుతూ వల్లూరు ముద్దుబిడ్డ అయినా పెండ్లికట్ల దేవదాసు తన వార్షికోత్సవాన్ని వల్లూరులో నిర్వహించడం సంతోషించదగ్గ విషయం అన్నారు, మన విచారణ అభివృద్ధి పరుష్టకై ఆర్థికంగా ఆధ్యాత్మికంగా అభివృద్ధి పరచడంలో ఎంతో కృషి చేస్తున్నారన్నారు, ఆయన భవిష్యత్తులో మరెన్నో పదవులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి పోరమామిళ్ల బి కోడూరు ఉల్లూరు చర్చిల పరిధిలో ఉన్న భక్తులు పాల్గొని దేవదాసును ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ విజయంపై జిల్లా కాంగ్రెస్ పార్టీ హర్షం



**కడప సెవెన్ రోడ్స్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయదుందుబి మోగించిన సందర్భంగా ఆదివారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర అధ్యక్షులు విష్ణు ప్రితమ్ రెడ్డి మరియు రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ ఆధ్వర్యంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాణాసంచా పేల్చి కార్యకర్తలం దరూ స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ విజయం రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. 2024 లోజరుగుఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వెంకటరమణారెడ్డి,పటాన్ అలీఖాన్, కుళ్లాయప్ప, హరి ప్రసాద్, మామిళ్ళ బాబు, మధు రెడ్డి, అబ్దుల్ రసూల్, సిద్దయ్య, గంగయ్య,కోటపాటిలక్ష్మయ్య, లావణ్య నాగరాణి, సంతోషమ్మ, గౌరీ, రాజు,సుబ్బు,నంది మండలం వెంకట సుబ్బయ్య, నంది మండలం సుశీల్, అఖిల్, గంగయ్య, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు రైల్వే పాసుల పంపిణీ

**ప్రొద్దుటూరు , మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సాదివ్యాంగులసేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. దివ్యాం గులకు, బధిరులకు రైల్వేపాసులుఅందజేశారు.అదే విధంగా కార్యక్రమంలో పాల్గొన్న దివ్యాంగు లందరికీ బహుమతులు అందజేశారు.రాష్ట్రఅధ్యక్షుడు షాకీర్ హుస్సేన్, రాష్ట్ర బధిరులసంఘంఅధ్యక్షుడు లక్ష్మి కిషోర్, భాష, వెంకటసుబ్బయ్య,భద్రుడుఎద్దుసుబ్బరాయుడు పవన్ కుమార్,అల్తాఫ్,హనుమంతుదివ్యాంగుల పాల్గొన్నారు.



# తెలుగుదేశం తోనే రాష్ట్రం అభివృద్ధి

- భీమునిపాడులోవైకాపా నుండి తెదేపాలో చేరిక

- టిడిపి ఇన్చార్జి పుట్టా సుధాకర్ యాదవ్



టిడిపి కండువా వేసి ఆహ్వానిస్తున్న సుధాకర్ యాదవ్

**దువ్వూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని మైదుకూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం దువ్వూరు మండలం భీమునిపాడు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో కుప్పన్నగారి రామాంజనేయరెడ్డి, పెద్దబోయిన పెద్ద పామిలేటి,గంగరాజు, నూతెటి నాగేశ్వర య్య,రామ సుబ్బారెడ్డి, నవనీస్వర్ రెడ్డి వారి అనుచరవర్గం కుటుంబాలు మైదుకూరు టిడిపి ఇన్ ఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో వైకాపా నుండి టిడిపి లో చేరడం జరిగినది.ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంపై విరక్తి చెంది టిడిపిలో చేరయడం జరిగినది. టిడిపిలో చేరిన వారందరికీ తెలుగుదేశం పార్టీ నేను ఎప్పుడు అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ రైతు విభాగం అధ్యక్షులు కారపురెడ్డి సంజీవరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా యువనేత నరేన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు




**చెన్నూరు మేజర్ న్యూస్:** కమలాపురం శాసనసభ సభ్యులు పి.రవీంద్రనాథ్ రెడ్డి తనయుడు,యువ నాయకుడు నరేన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మల్ల సాయికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ఇర్కన్ సర్కిల్ నుండి చెన్నూరు వరకు మండల వ్యాప్తంగా ఉన్న వైసీపీ నాయకులతో కలిసి భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. నాన్న శివారెడ్డి,బాబాయ్ గుమ్మల్ల మధుసూదన్ రెడ్డి ల మధ్య డీజే మోతలతో, యువకుల కేకలతో అట్టహాసంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. బస్టాండ్ కూడలిలో కేకుకట్‌చేసి అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం వైయస్సార్ పార్టీ కార్యాలయం దగ్గర ఉన్న దివంగత నేత రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మండలంలో నాయకుల పుట్టినరోజులు ఎన్నో చేశారు కానీ ఇంత పెద్ద ఎత్తున ఎప్పుడు కూడా నిర్వహించలేదని భారీ ఎత్తున మండల స్థాయిలో నిర్వహించడం గర్వకారణం అని సీనియర్ నాయకులు కొనియాడారు. జన్మదినం జరుపుకుంటున్న యువనేత నరేన్ రెడ్డి ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్,మండల కన్వీనర్ జి.ఎన్ భాస్కర్‌రెడ్డి,టౌన్‌కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, గుమల్ల మధుసూదన్ రెడ్డి,గుమల్ల శివారెడ్డి, ఎంఎంటిసి నాగిరెడ్డి, కో ఆప్షన్ నెంబర్ వారిష్, అబ్దుల్ రబ్బు,అన్వర్ హుస్సేన్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు సొంటం నారాయణరెడ్డి, సర్పంచులు చంద్ర యాదవ్,సుదర్శన్ రెడ్డి,యువ నాయకులు ప్రదీప్‌రెడ్డి,బీసీ యువ నాయకులు నిత్య పూజయ్య, సత్యరాజు ఓబులంపల్లె అన్వేష్ రెడ్డి సాగర్ రెడ్డి,జుమాన్,కృష్ణ,మహేశ్వర రెడ్డి,పాల్గొన్నారు.



## రెవెన్యూ పోలీస్ సార్లు ఓసారి ఇలా చూడరు




**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రంలో నడిబొడ్డునపంచాయతీ ఆఫీస్ ఎదురుగాఓటపాసుల శాశ్వత దుకాణదారుడు సూచిక బోర్డు ఏర్పాటు చేసుకొని ఇక్కడ టపాసులు అమ్మ బడును అని ఏర్పాటు చేసి ఉంటే దానిపైన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చర్యలు తీసుకోవడం లేదని దీని వెనక ఏమీ మతలాబు ఉందని మం డల ప్రజలు చర్చించుకుంటున్నారు జనసంచారం ఉన్న ప్రాంతాలలో ఇలా ంటి సూచిక బోర్డులు ఉండకూడదు చూచిక బోర్డు పబ్లిక్ గా ఏర్పాటు చేసుకు ంటే అక్కడ అమ్మకాలు జరుగుతూ ఉంటాయి అనిప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు దీనిపైనవెంటనేస్పందించి ఆ సూచిక బోర్డును తొలగించి చర్యలు చేపడతారని ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు పత్రికలలో వార్తల్లో వస్తున్న తొలగించలేదు అంటే అతని వెనక ఎంత రాజకీయ ప్రాబల్యం ఉందో అర్థం చేసుకోవచ్చుతక్షణమే బోర్డులు తొలగించాలి అని ప్రజల డిమాండ్ చేస్తున్నారు

# రెడ్డివారిపల్లి బ్రిడ్జికి మోక్షం లేదా?

- పంతగాని నరసింహ ప్రసాద్



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో నుండి ఎమ్మెల్యే స్వగ్రామమైన అయిన రెడ్డివారిపల్లెకి కొన్ని సంవత్సరాలుగా బ్రిడ్జిని వేస్తున్నారని, అయితే ఆ బ్రిడ్జి పూర్తికాక పోవడం అత్యంత బాధాకరమని, ప్రజలతో చెలగాట మాడడం ఎమ్మెల్యేకు సరదా అని, రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ దుయ్య బట్టారు. ఆదివారం బ్రిడ్జి పనుల దగ్గరికి వచ్చి ఆయన నివ్వెరపోయాడు. వర్షాకాలం లో వర్షాలు వస్తాయని తెలిసి కూడా నిర్లక్ష్యంగా జరుగుతున్న పనుల పట్ల ఆయన అసంతృప్తిని వెలబుచ్చారు. కేవలం కొత్త కొత్త జీవోలను తెచ్చి రైల్వే కోడూరు ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారని అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని ఆయన అన్నారు. అదేవిధంగా రెడ్డివారిపల్లె నుంచి వచ్చిన కొంతమంది యువకులు గత సంవత్సరం ఈ వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పినా ఎట్టకేలకు ఎమ్మెల్యే ఇచ్చిన హామీ తృంగలో తొక్కినట్లు అయిందని రెడ్డివారిపల్లె గ్రామస్తులు పంతగాని నరసింహ ప్రసాద్‌కుసంఘీభావంపలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొక్కసం సునీల్, దళిత నాయకులు కూని చంద్రయ్య, బీసీ నాయకులు అమర్, కస్తూరి దినేష్ నాయుడు, సాయి, హరి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి లో చేరిన 50 కుటుంబాలు

**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ప్రకాష్ నగర్ ఇందిరా నగర్ లకు చెందిన 50 కుటుంబాలు జమ్మలమడుగు ఎమ్మెల్యే మూలె సుధీర్ రెడ్డి, యర్రగుంట్ల నగర పంచాయతీ మున్సిపల్ చైర్మన్ మూల హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సిపి జిల్లా సెక్రెటరీ దండే రవి ప్రకాష్ ఆధ్వర్యంలో 50 కుటుంబాల వారు వైయస్సార్సీపి కండువా కప్పుకున్నారు. చేరిన వారిలో ప్రభాకర్,సంజీవ్‌గాల్లనాగరాజు ,పోతుల ప్రభు కుమార్ ,తంబోల్లా నాగరాజు, మహేష్ ,గంగుల ప్రకాష్, క్రిస్టఫర్, చిన్న, ఉత్తయ్య,ఆటో జాన్, కుటుంబాలు వైఎస్ఆర్సిపి లో చేరాయి. వైయస్సార్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆకర్షితులై వైఎస్ఆర్సిపిలోనికి చేరినట్లు తెలిపరు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ సీఎం జగన్ వెంటనే ఉన్నారన్నారు. దండే రవి ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే వైఎస్ఆర్ సీపీకి బలోపేదమని, ప్రచారంలో సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి గెలుపు లక్ష్యంగా ప్రచారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు సూర్యనారాయణ రెడ్డి, కె వి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



# స్టాన్‌ఫోర్డ్ ఇన్నోవేషన్ ఫెలోస్ ప్రోగ్రాంకు మిట్స్ విద్యార్థుల ఎంపిక



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా, మదనపల్లె పట్టణం సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు బి.టెక్ చదువుతున్న నలుగురు విద్యార్థులు స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం వారి యూనివర్సిటీ ఇన్నోవేషన్ ఫెలోస్ ప్రోగ్రాంకు ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ బి.టెక్ - సిఎస్‌ఈ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) రెండవ సంవత్సరం చదువుతున్న మునితనోజ్ వసంతపల్లె,లోకేష్ అయ్యస్వామి,బి.టెక్-సిఎస్ఇఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మూడవ సంవత్సరం చదువుతున్న అమేయ శ్రీ కసా, బి.టెక్ - ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న ధరణివేమూరిలుఎంపికయినట్లు ఆయన పేర్కొన్నారు.యూనివర్శిటీఇన్నోవేషన్ ఫెలోస్ ప్రోగ్రామ్ ను స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం యొక్క హస్సో ప్లాట్‌నర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ (డి.స్కూల్) నిర్వహిస్తుందని, డిజైన్, సృజ నాత్మకత, ఆవిష్కరణ వ్యవస్థాపకతతో క్యాంపస్ ఎంగేజ్‌మెంట్‌ను పెంచడానికి విద్యార్థి నాయకులనుప్రోత్సహించే అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం వారు ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని ఆయన అన్నారు.ఈ యూనివర్శిటీ ఇన్నో వేషన్ ఫెలోస్ ప్రోగ్రాంకు 15 దేశాల్లోని 68 ఉన్నత విద్యా సంస్థల నుండి 261 మంది విద్యార్థులు యూనివర్శిటీ ఇన్నోవేషన్ ఫెలోలుగా పేరుపొం దారనిఅందులోమిట్స్‌నుంచి నలుగురు విద్యార్థులు ఉన్నట్లు ఆయన అన్నారు. ఈ విద్యార్థులు 2024 ఏప్రిల్ మాసంలో వారం రోజులపాటు నెదర్లాండ్ దేశంలో ఉండే యూనివర్శిటీ ఆఫ్ ట్వెంటేలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.ఈ విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, ఇంటర్నేషనల్ సెల్ సీనియర్ మేనేజర్ యు.విజయలక్ష్మి, అధ్యా పకులు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

## - దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు పంపిణీ



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రతి సంవత్సరం డిసెంబరు 3వ తేదీ నుండి 9వ తేదీ వరకు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ వారోత్సవాలు నిర్వహించు కోవడం ఆనవాయితీ.ఇందులో భాగంగా వెలుగు సంస్థ నందు డిసెంబర్ 3వ తేదీన అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని జరుపుకున్నారు.అన్ని రంగాలలో వికలాంగుల ఎదుగుదలను ప్రోత్సహించేందుకు దోహదం చేస్తుంది.ఈ దినోత్సవం రోజున సహాయ ఉపకరణాలు కొరకు అర్జీలు అందజేసిన వికలాంగులకు వెలుగు సంస్థ నందు వీల్ చైర్స్-30, వినికిడి యంత్రాలు-40, ట్రై సైకిళ్లు-2,చేతికర్రలు -60,ఎల్బో స్టిక్స్ మొదలైనవి అందజేయడం కొరకు ఏర్పాటు చేయడం జరిగిం దని వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి తెలియజేశారు.వెలుగు వృద్ధాశ్రయం ఉన్నవృద్ధులు దేవమ్మ,పి.లక్ష్మిదేవమ్మకు వినికిడి యంత్రాలను ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.అనంతరం చిన్నారులకు అంతర్జాతీయ దినోత్సవంపై ప్రసంగాలు,నృత్య ప్రదర్శనలు చేసి అందరిని అలరించారు. అనంతరం వెలుగు చిన్నారులకు నిర్వహించిన వివిధ రకాల ఆటలపోటీలలో ప్రథమ,ద్వితీయ,తృతీయ విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ యం.ఉదయ మోహన్ రెడ్డి,వెలుగు ప్రిన్సిపాల్ పి.లీనకుమారి, సిబ్బంది,




చిన్నారులు వృద్ధులు పాల్గొన్నారు.

**మెప్మా ఆధ్వర్యంలో వికలాంగులకు ర్యాలీ**

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భముగా ఆదివారం జమ్మలమడుగు మున్సిపాలిటీ మెప్మా ఆధ్వర్యంలో ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవన్ని పురస్కరించుకోవడం జరిగినది. ప్రతిభావంతులకు ( వికలాంగులకు)ర్యాలీ నిర్వహించడం జరిగింది. పాల్గొన్న వారికి వివిధ రకాల పండ్లు పంచడం జరిగింది. మెప్మా అధికారి గంగులయ్య మాట్లాడుతూ మనిషి మనిషి ఆవిడతనం.. మనసులోని ధైర్యానికి విజయానికి ఆటంకం కాదు.. మనసులోని అవుటితనం.. ఎందరికోవారిని దూరం చేస్తుంది..ఆడ,మగ వివిధ రకాల వికలాంగులను పొదుపు సంఘాలలో చేర్చి వారిని ఆర్థికపరంగా బలోపేతం చేయడంలో మా సిబ్బంది అండగా ఉంటుందని, అలాగేటైలరింగ్ ,కంప్యూటర్లలో శిక్షణ పొంది జీవనోపాధి పొందాలని అందరికీ మెప్మా వారి సిబంది అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగినది.( లక్ష్మీ విభిన్న ప్రతిభావంతుల సంఘం నకు 3 లక్షలు,రోజా విభిన్న ప్రతిభావంతుల సంఘం నకు 6 లక్షల వారి కెనరా బ్యాంకు వారు చెక్కు రూపంలో అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెప్మాసిబ్బందిరసులమ్మ ఉషా రాణి శ్రీనివాసులు ఎస్ ఎల్ ఎఫ్ ఆర్పీలు ప్రశాంతి, మౌనిక, ఎలీషామ్మా రేణుక , టి ఎల్ఎఫ్ ఆర్పీ ప్రతిభవంతులు సంఘ సభ్యులు పాల్గొనడం జరిగినది.






**బద్వేలు మేజర్‌న్యూస్:** కడప జిల్లా బద్వేలు పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాంశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా సమగ్ర శిక్షణ ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సామాజిక అధికారిత శివిర్ కార్యక్రమాన్ని నిర్వహించారుఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఎమ్మెల్సీ డి.సి.గోవింద రెడ్డి,ప్రభుత్వ సలహా దారుడు నాగార్జున రెడ్డి,హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులకు ఆత్మస్థైర్యం మనోధైర్యం నింపే దిశగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని రానున్న కాలంలో వారి అభ్యున్నతకు మరింత పాటు పడుతుందని ఆయన తెలిపారు అదేవిధంగా వికలాంగుల కోసం 12రకాల పరికరాలను భారత్ ప్రభుత్వం సహకారంతో కడప పార్లమెంట్ సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో 731 మందికి వివిధ రకాల ఉపకరణాలను పంపిణీ చేశారు ఎంపీ అవినాష్ రెడ్డి సహకారంతో 90 లక్షల రూపాయల ఎంపీ లార్డ్స్ నిధులు తోటి భారతదేశ చరిత్రలోనే గతంలో ఎప్పుడూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనీ కడప జిల్లాలో దివ్యాంగుల ముఖాలలో చిరునవ్వే ప్రాధాన దేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఈసందర్భంగా వారన్నారు ఈకార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి శాఖ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ గతంలో కొద్దిమందికే ఉపకరణాకు ఇచ్చేవారని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ప్రభుత్వంలో వేలాదిమందిదివ్యాంగులకుఇలాంటి ఉపకారణాలు ఇవ్వడం ఇది ఒక చరిత్రని వీటిని సద్వినియోగం చేసుకొని జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని దివ్యాంగులును ఉద్దేశించి ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలోసగరకార్పొరేట్ చైర్మన్ రమణమ్మ, మున్సిపల్అధ్యక్షుడు సుందరరామిరెడ్డి , మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకట కృష్ణారెడ్డి,జిల్లా కార్యదర్శి ఈగ యద్ధారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాలస్వామి, గిద్దలూరు నియోజకవర్గపరిశీలకుడుబంగారు శీనయ్య బద్వేలు జడ్పిటిసి వంకెల చిన్న పోలిరెడ్డి పాల్గొన్నారు.



# వైకల్యం శరీరానికి మాత్రమే- సంకల్పాన్ని వైకల్యం అడ్డుకోలేదు

## అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం



**లింగాల మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మీ బి.బాలవెంకటేశ్ , వైకల్యం శరీరానికి మాత్రమే, సంకల్పాన్ని వైకల్యం అడ్డుకోలేదు అని నా మిత్రబృందం అందరు నా వెంట ఉండి నన్ను మేము ఉన్నాము నీవెంట బాలవెంకటేశ్ అని నన్ను ముందు పెట్టి ఈ కార్యక్రమం నా చేతులు మీదుగా చేయించిన ప్రతి మిత్రుడుకి హృదయ పూర్వక ధన్యవాదాలు, ఇక అసలు విషయానికి వస్తే ధీనబందు అనే ఆశ్రమము లింగాల మండలం, లింగాలలో ఉంది, నిజంగానే దివ్యాంగుడైన జనార్ధన్ రెడ్డి వారికి ధీనబందువే ఎలా అంటారా, జనార్ధన్ రెడ్డి సంకల్పం ముందు వైకల్యం కూడా ఓడిపోయింది అంటాను నేను, ధీనబందు ఆశ్రమము లో ఉన్న ప్రతి ఒక్కరూ దిక్కూ మెక్కులేనివారే మరియు చాలా మందికి మతిస్థిమితం కోల్పోయిన వారు కూడా ఉన్నారు అలాంటి వారిని అందరిని చేరదీసి వారి మూడు పూటలా పౌష్టికాహారం అందించడం అంటే మాటలు కావు, ఈ అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా నా మిత్ర బృందం సహయ సహకారాలు తో ఈ రోజు మూడు పూటలు ఆహారం అందించి మరియు వారికి అవసరాలుకు బియ్యం, మంచాలు అందించడం జరిగింది, ఈ ధీనబందు ఆశ్రమము తో పాటు పులివెందులలో ఉన్న అందుల అశ్రమంలో కూడా భోజనం అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పిఈటి శ్రీ కొండా రెడ్డి , మరియు వెంగల కొండారెడ్డి సహకారంతో, నా వంతు నా మిత్రుల సహయ సహకారాలు మీ బి. బాలవెంకటేశ్ బయ్యమ్మతొట సచివాలయం వెల్ఫేర్ సెక్రటరీ అయిన నేను నిర్వహించడం జరిగింది, నా విన్నపం మీకు వీలు ఉన్నపుడు, మీ , మీ కుటుంబ సభ్యుల శుభకార్యాలు ఈ ధీనుల సమక్షంలో జరుపుకుని, మేము మీకు అండగా ఉంటాము, మేము కూడా మీ కుటుంబ సభ్యులమే అనే మనో ధైర్యాన్ని అందంచ వలసినదిగా కోరుతున్నాను సార్, ఈ సందర్భంగా శ్రీ జనార్ధన్ రెడ్డి అన్న కి దుశ్శాలవుతో పి ఈ టి కొండారెడ్డి చేతులు మీదుగా సన్మానించడం జరిగింది..ఈ ధీనబందు ఆశ్రమముకు మీ సహయ సహకారాలు అందించవలసిందిగా నా ప్రార్ధన.



# నారి శక్తి సమ్మేళనానికి బయలుదేరిన మహిళలు



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** కడపలో జరిగే నారి శక్తి సమ్మేళనానికి ఆదివారం ప్రొద్దుటూరు నుండి రాష్ట్రీయ సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలు బయలుదేరి వెళ్లారు. మహిళలలో చైతన్యం కలిగించడం ద్వారా భారతీయ సంస్కృతి కుటుంబ విలువలను పరిరక్షించడం దేశ సమగ్ర అభివృద్ధిలో మహిళలభాగస్వామ్యాన్నిపెంచడంవివిధరంగాలలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి పరిష్కార మార్గాలను కనుగొనడం మహిళల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం అనే ఉద్దేశంతో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ నారీ శక్తి సమ్మేళనం కడపలో శ్రీ లలితా పంచ యతన దేవాలయం చిన్మయమిషన్‌కడపలోనితిరుపతి రోడ్డులో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ప్రొద్దుటూరు నుండి రాష్ట్రీయ సేవా సమితి కన్వీనర్ మాధవి ఆధ్వర్యంలో దాదాపు 75 మంది మహిళలను ప్రొద్దుటూరు ఆర్ఎస్ఎస్ నగర కార్యవాహ రవి, విభాగ్ బౌద్ధిక్ ప్రముక్ ప్రసాద్, ఆర్ఎస్ఎస్ సీనియర్ నరసింహ, గోసేవప్రముఖ్‌వెంకటరమణారెడ్డితగిన ఏర్పాట్లు చేసి మహిళలను పంపించారు.

# భారతరత్న డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ జయంతి



**ప్రొద్దుటూరు, ప్రతినిధి మేజర్ న్యూస్ :** భారత గణతంత్ర రాజ్యానికి మొదటి రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి తెలిపారు. స్థానిక శ్రీరాముల పేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఆదివారం డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ జయంతి వేడుకలు ఆయన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత వ్యాయామ అధ్యాపకులు కోటా ఓబుల్ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు మునయ్య,పాల్ టెక్నిక్ భౌతిక శాస్త్ర అధ్యాపకులు సురేంద్ర రెడ్డి, ఉపాధ్యాయులు సాయికుమార్, సుబ్రహ్మణ్యం భాగవతార్ యడవల్లి రమణయ్య, వంశీకృష్ణ,కొండ, కిరణ్ పాల్గొన్నారు.

# ఓటరు జాబితా పరిశీలనలో పాల్గొన్న జంగాల శివరాం రాయల్

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఓటరు జాబితాలో సవరణలకు రెండు రోజులు అవకాశం కల్పించింది.ఈ నేపథ్యంలో రెండవ రోజైనా ఆదివారం జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లాల ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం రాయల్ పప్పిరెడ్డిగారి పల్లె పరిధిలోని మరియు పార్ట్ రామిరెడ్డిగారిపల్లె 15,16 బూత్ లకు సంబంధించి నక్కలదిన్నెలోని మునిసిపల్ అప్పర్ ప్రైమరీ స్కూల్ నందు 15వ బూత్ బీఎల్ఓ చంద్ర మౌళి,16వ బూత్ బీఎల్ఓ సుదర్శన్ లతో కలిసి ఓటరు జాబితా పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా శివరాం రాయల్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల అనుసారాం ఎన్నికల అధికారులు జాబితాను పారదర్శకంగా రూపొందించాలన్నారు.ముఖ్యంగా మరణించిన వారి పేర్లు తొలగింపు,చిరనామా మారిన వారి ఓట్లను సవరించాలన్నారు. ప్రజలు కూడా ఓటరు జాబితాను క్షున్నంగా పరిశీలించి,తమ ఓటు జాబితాలో ఉండేవిధంగా జాగ్రత్త పడాలని జనసేన పార్టీ తరపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.అదేవిధంగా మదనపల్లె పట్టణంలో అన్ని బూత్ లలో జనసేన క్రియాశీలక సభ్యులు ఓటరు జాబితా కార్యక్రమంలో పాల్గొన్నారని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శేషాద్రి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అద్వితీయ విజయం

– ఎస్.రెడ్డిసాహెబ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అద్వితీయ విజయం సాధించడంతో అన్న మయ్య జిల్లా,మదనపల్లి పట్టణంలో పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నారు.కాంగ్రెస్ పార్టీ మదనపల్లి నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డిసాహెబ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున బాణాసంచా కాల్చి ప్రజలకు,అభిమానులు,పార్టీ శ్రేణులకు మిఠాయిలు పంచి పెట్టారు.ఆదివారం కాంగ్రెస్ పార్టీ తెలం గాణ రాష్ట్రంలో విజయ తీరానికి చేర్చిన సంద ర్భంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం సందర్భంగా మదనపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ విగ్రహానికి పూల మాల వేసి పురప్రజలకు స్వీట్లు పంచి,రాహుల్ గాంధీ నాయకత్వాన్ని కొనియా డుతూ బెంగళూరు బస్టాండ్ ఇందిరమ్మ సర్కిల్ దగ్గరనుండిరింగ్ రోడ్డు సర్కిల్ వరకు విజయోత్సవ ప్రదర్శన నిర్వ హించి పెద్ద సత్తన బాణాసంచ కాల్చి,మిఠాయిలు కాంగ్రెస్ పార్టీ గెలుపును స్వాగ తిస్తూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మదనపల్లి నియోజకవర్గం నాయకులు, పీలేరు నియోజకవర్గం కన్వీనర్ ఎస్.రెడ్డిసాహెబ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి అన్ని తానై సర్వశక్తులు ఒడ్డి కాంగ్రెస్ పార్టీకి విజ యతీరానికి చేర్చారని అయ నకు శుభాకాం క్షలుతెలిపారు.రానున్నఎన్నికలకు తెలంగాణ స్ఫూర్తితో ఏపీలో గెలుపే ధ్యేయంగా ముందుకు సా గుతామని ప్రకటించారు.ఇందులో భాగంగా కాంగ్రెస్‌పార్టీవిజయోత్సవ సంబరాలలో కార్య కర్తలుఉత్సాహంగాపాల్గొనిఘనంగా జరుపు కోవ డంజరిగింది.ఈకార్యక్రమంలోమండల నాయకులు వై.సురేంద్రరెడ్డి,ఎస్.ముబారక్ ఖాన్, ఎస్.కె.బాషా, గంగులప్ప,ఎస్.మహ బూబ్ పీర్,బి.శరత్ కుమార్ రెడ్డి,వై.రవి,మహమ్మద్ అలీ,తలారీ వెంకటరమణ, మహమ్మద్‌రఫి,ఎస్.అల్లాబక్షు, సయ్యద్, సోను, అర్బాజ్,బయ్యారెడ్డి,పాలేటి,అనీష్,రెహాన్, వెంక టేష్,సుధాకర్, అఖిబ్,ఇషాక్, నవీన్, శిరాజ్,గణేష్, కాశీం, బావాజాన్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలిలు అన్నిరంగాల్లో అద్భుత ప్రగతి సాధించాలి

– పద్మశాలీ సంఘం నాయకుల ఆకాంక్ష



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పద్మశాలీలు అన్ని రంగాల్లో అద్భుతమైన ప్రగతిని సాధించాలని పద్మశాలీ సంఘం నాయకులు ఆకాంక్షించారు. ఆదివారం మదనపల్లి పట్టణం అమ్మచెరువు మిట్టపై గల భక్త మార్కండేయ స్వామి ఆలయం నందు పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 10వ కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులుగుత్తికొండ త్యాగరాజు,అధ్యక్షులు సామా వెంకట సుబ్బయ్య తదితర పద్మశాలి సం ఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారు తున్నపద్మశాలిలుఆర్థికంగా,సామాజికగా వెనుకబడి ఉన్నారన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పద్మశాలిల అభ్యున్నతి,సంక్షేమంకోసంకృషిచేయాలని డిమాండ్ చేశారు.పద్మశాలి కులస్థులు స్వతహాగా చేనేత కులవృత్తి మీద ఆధారపడ్డారని, కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు చేనేతకు సంబంధించిన ముడి సరుకులను జివిస్టి తగ్గించి,చేనేత కార్మికు లకు ప్రత్యేక బీమా కల్పించి,చేనేత ఉత్పత్తులపై 18 శాతంఉన్నజీఎస్టీని తగ్గించిఆదుకోవాలని కోరారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులు,సాఫ్ట్ వేర్,వైద్యర ంగాల్లో, ఉన్నత స్థితిలో రాణిస్తున్న పద్మశాలిల ప్రతిష్టను పెంచడం గర్వంగాఉందన్నారు. భవిష్యత్తులో పద్మశాలీలు ఐకమత్యంతో ముందుకు సాగాలని తద్వారా ఆర్థిక, రాజకీయ,సామాజికరంగాలలో అభివృద్ధి కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా పద్మశాలి బంధు మిత్రులు,స్నేహితులు ఈ వనభోజనాలకు అన్న మయ్య జిల్లా నలు మూలల నుండి పద్మశాలి కుల బాంధవులుఅధికసంఖ్యలోతరలివచ్చి ఆటపాటలతో తమ ఐక్యతను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో సప్తగిరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ వసంత్‌కుమార్, గునిశెట్టిలక్ష్మీనారాయణ, త్రివేదుల మురహరి, గుత్తి శ్రీరాములు, ఆమంచి రెడ్డప్ప, ఆమంచి మురళి, మంచి మధు,గుత్తి రాజా,సుధా రెడ్డిశేకర,పలవర సురేషు, సంద భాస్కర,భీమిశెట్టి శంకర,ఉట్ల శంకర నారాయణ,జనగం కృష్ణ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో సంబరాలు

**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** పక్క రాష్ట్రమైన తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించడం పట్ల హర్షాన్ని వెలిబుచ్చినట్టు రాష్ట్ర కాంగ్రెస్ మీడియా సోషల్ మీడియా సమన్వయకర్త జానకి రామకృష్ణ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర కాబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక శు భాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఆంధ్ర రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ తన ఉనికిని చాటుకుంటుందని అన్నారు. 2024లోజరగబోయేపార్లమెంటు ఎన్నికల్లో కాం గ్రెస్ పార్టీ విజయ బావుటా ఎగురవేసి కేంద్రంలో అధికారాన్ని హస్తగతం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయానికి చిహ్నంగా వేంపల్లి రోడ్ లో గల సుబ్రమణ్య శర్మ గృహం వద్ద స్థానిక నాయకులుకార్యకర్తలుఅభిమానులతో కలిసి బాణా సంచా కాల్చి, మిఠా యిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలోకడపజిల్లా ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్య శర్మ, కార్యదర్శి ఓబయ్య, యర్రగుంట్ల మండల అధ్యక్షులు జయరాం రెడ్డి, మైనారిటీ నాయకులు ఖాదర్ బాషా, జమ్మలమడుగు మండల అధ్యక్షులు పుష్పరాజ్,పట్టణఅధ్యక్షులు రాజేష్, సుబ్బారా యుడు,సంజయ్,ప్రవీణ్‌కుమార్ తదితర నాయ కులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కాంగ్రెస్ విజయం..

రాయచోటి కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో సంబరం

**రాయచోటి , మేజర్‌న్యూస్ :** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయం ముందు బాణ సంచ పేల్చి , స్వీట్లు పంచిపెట్టి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు . ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో గెలుపొందిన ప్రతి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేకు, వారి విజయాన్ని సహకరించిన కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివ కుమార్, ముఖ్యమంత్రి పదవి ప్రమాణ స్వీకారం చేయబోతున్న రేవంత్ రెడ్డికి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు ఎస్ దర్బార్‌భాష, జిల్లా మీడియా చైర్మెన్ నరేష్, రాయచోటి, చిన్నమండెం మండల అధ్యక్షులు రమణ, నూరుల్లా, చింతకాయల తబ్రేజ్ తదితరులు పాల్గొన్నారు.




## మృతుని కుటుంబానికి వైయస్సార్ బీమా పదివేలు అందజేత

**చెన్నూరు మేజర్‌న్యూస్:** చెన్నూరు మండలంలోని అరుంధతి నగర్ లో నివాసం ఉంటున్న చెప్పలి చెప్పలయ్య అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.దీంతో మృతుని కుటుంబ సభ్యులకు వైయస్సార్ బీమా పథకం ద్వారా తక్షణ సహాయం కింద పదివేల రూపాయలు మృతుని కుటుంబసభ్యులకు ఎంపీపీ, సర్పంచ్ చేతుల మీదుగా ఆదివారం అందివ్వడం జరిగింది.ప్రభుత్వం నుండి రావాల్సిన మిగతా డబ్బుల ఆర్థిక సహాయం వారి కుటుంబానికి త్వరలోనే అందివ్వడం జరుగుతుందని ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్‌అన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ సిద్ధి గారి వెంకటసుబ్బయ్య వైసీపీ యువనాయకులుటి.ఎన్.చంద్రారెడ్డి,సుధాకర్‌సచివాలయసిబ్బందిపాల్గొన్నారు



## మూడు రాష్ట్రాల్లో బిజెపి ఘనవిజయం

జమ్మలమడుగులో సంబరాలు చేసుకున్న బీజేపీ శ్రేణులు



పాత బస్టాండ్ లో సంబరాలు జరుపుకుంటున్న బిజెపి నాయకులు

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** ఆదివారం వెలువడిన నాలుగు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయ కేతనం ఎగరవేయడంతో మాజీ మంత్రి ఏపీ బీజేపీ ఉపాధ్యక్షులు శ్రీ చదివిరాళ్ల ఆదినారాయణ రెడ్డి మరియు ఏపీ బీజేవైఎం ఉపాధ్యక్షులు శ్రీ డాక్టర్ చదిపిరాళ్ల రాజేష్ రెడ్డి ఆదేశాల మేరకు జమ్మలమడుగు బిజెపి పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా నాలుగు రోడ్ల కూడలి వరకు వెళ్లి గాంధీ అంబేద్కర్ గార్ల విగ్రహాల వద్దకు వెళ్లి వారికి పూలమాలలు వేసి భారీగా బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచి సంబరాలు జరుపుకోవడం జరిగింది. జమ్మలమడుగు బిజెపి కన్వీనర్శ్రీజే కొండయ్య రాయలసీమ మైనారిటీ మోర్చా ఇంచార్జ్ మహమ్మద్ రఫీ జమ్మలమడుగు మున్సిపల్ బిజెపి కౌన్సిలర్లు ఆరు మండలాల అధ్య క్షులు, ఆరు మండలాల ఇన్చార్జిలు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## తెలంగాణా సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ విజయం



**రాజంపేట ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** జరిగిన తెలంగాణా సార్వత్రిక ఎన్నికల లెక్కింపులో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించి అధికారం ఛేదించుకున్న శుభ సందర్భంగా రాజంపేటకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి స్వీట్స్ పంచి సంబరాలు జరుపుకున్నారు. బిజెపి పార్టీని కేంద్రంలో కూకటివేళ్లతో పెక్కలించాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉంది అనిపూల భాస్కర్‌అన్నారు.ఈ గెలుపును స్ఫూర్తిగా తీసుకుని జరగబోయే ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా పార్టీని అధికారంలోకి తీసుకువస్తామని పేర్కొన్నారు.తదుపరి పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రజల సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు.రాజంపేట నియోజకవర్గ బాధ్యులు పూల భాస్కర్,ఈ కార్యక్రమం లో రాజంపేట మండల అధ్యక్షుడు జనార్ధన్, ఒంటిమిట్టమండల అధ్యక్షుడు శెట్టిపల్లి సన్నీ, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చందు, కాంగ్రెస్ నాయకులు వెంకటేశు, నారాయణ, శివ తదితరులు పాల్గొన్నారు.

## జావిద్ హుస్సేన్ గృహప్రవేశ వేడుకల్లో రెడ్యం సోదరులు

**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు మండలం, వని పెంట గ్రామానికి చెందిన తెదేపా నేత, జిల్లా పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యులు మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ ఖాజీపేట జాఫర్ హుస్సేన్ కనిష్ట పుత్రుడు ఖాజీపేట జావిద్ హుస్సేన్ మైదుకూరు పట్టణం బద్వేల్ రోడ్డు లోని మహబూబ్ నగర్ లో నిర్మించిన నూతన గృహప్రవేశ వేడుక కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ వేడుకల్లో తెదేపా రాష్ట్ర మాజీ కార్యనిర్వాక కార్యదర్శి, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యంవెంకటసుబ్బారెడ్డి తెదేపా సీనియర్ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్టు వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా తెదేపా మాజీ ఉపాధ్యక్షుడు ప్రముఖ న్యాయవాది రామిశెట్టి శ్రీనివాసులు (ఆర్.శీను) లు హాజరై ఖాజీపేట కుటుంబందినప్రవర్తమానంగాఅత్యున్నతస్థాయికి చేరాలని ఆకాంక్షించారు. తెదేపా నేతలు ఫరీద్ గారి ఇస్మాయిల్, ఇమామ్ భాష, జమాల్ వల్లి, షబ్బీర్, అన్వర్‌హుస్సేన్‌లతోపాటు,ఎన్ఆర్.ఐచెప్పలికరిముల్లా ఇతరులు పాల్గొన్నారు.



# మిచౌంగ్ తుఫాన్ నేపథ్యంలో నేడు పాఠశాలలకు సెలవు

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ గిరీష

**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పై "మిచౌంగ్" తుఫాన్ ప్రభావం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోరారు. తుఫాన్ సందర్భంగా ముందస్తు చర్యల్లో భాగంగా ఈదురు గాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ సూచన మేరకు, అన్నమయ్య జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు మరియు విద్యాసంస్థలకు సోమవారం రోజు జిల్లా వ్యాప్తంగా పాఠశాలలకు సెలవు దినంగా ప్రకటిస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా రైల్వే కోడూరు, రాజంపేట, తదితర ప్రాంతాలలో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఆ ప్రాంత ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ కోరారు.

## యువత ఓటరుగా నమోదు చేసుకోండి...



**బి.కొత్తకోట మేజర్ న్యూస్ :** 18 ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి ఎండి మస్తాన్ సూచించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం ఆదివారం మండలంలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో జరిగింది. ఈ సందర్భంగా బి. కొత్తకోట నగర పంచాయతీ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద తంబళ్లపల్లి టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ ఆదేశాలతో పలువురు టీడీపీ నాయకులు ఓటరు జాబితాను పరిశీలించి, కొత్త ఓటర్ నమోదు, చేర్పులు, మార్పులు, డిలీట్, అప్లికేషన్లు బిఎల్ వో లకు సమర్పించారు. అలాగే మండలంలోని గట్టు గ్రామంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు రెడ్డన్న, బూత్ కన్వీనర్ శీతివారిపల్లె రెడ్డప్ప, ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి ఎండి మస్తాన్, టిడిపి యూనిట్ ఇంచార్జ్ సమీఉల్లా, బూత్ కన్వీనర్ శిల్పా అంజి, కాశీపల్లి నరసింహులు, బిఎల్వో లు, రెవిన్యూ సిబ్బంది, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లను నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీ బాలాజీ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ శీలం సరోజా రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం లక్కిరెడ్డిపల్లి,చౌటపల్లి సచివాలయాల్లో ఏర్పాటు చేసిన వీక్షిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో ప్రసంగించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదలకు ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన పథకం కింద గ్యాస్ సిలిండర్ మరియు స్టౌవ్ ఉచితంగా ప్రభుత్వం అందిస్తున్నదని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.గతంలో ఉజ్వల్ యోజన పథకం కింద 502 కనెక్షన్లు పంపిణీ చేశామని వారికి సబ్సిడీ 300 రూపాయలు వర్తిస్తుందని సబ్సిడీ రానివారు ఆధార్ కార్డు తో బాలాజీ గ్యాస్ ఏజెన్సీ ఆఫీసులో సంప్రదించాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి రమేష్ బాబు మాట్లాడుతూ వ్యవసాయదారులు పంట పొలాలు మరియు మామిడి తోటలకు క్రిమిసంహార మందులు పిచికారి చేసుకోవడానికి డ్రోన్ సులభతరంగా ఉంటుందని తక్కువ ఖర్చుతో మందులు పిచికారి చేసుకోవచ్చని ప్రభుత్వం 40% సబ్సిడీతో డ్రోన్ అందిస్తున్నదని అన్నారు.మండల అభివృద్ధి అధికారి ప్రభుత్వం అందిస్తున్న 15 రకాల పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కార్యక్రమానికి వచ్చిన రోగులకు మందులు పంపిణీ చేశారు.ఐసిడిఎస్ మరియు జడ్పీఎన్ఎఫ్ సిబ్బంది స్టాల్ ఏర్పాటు చేసి ప్రజలకు పౌష్టికాహారం మరియు పెట్టుబడి లేని వ్యవసాయం పైన అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం ప్రజలతో దీక్షిత్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కోనంపేట పిహెచ్సి వైద్యులు సిద్దయ్య,మండల అభివృద్ధి అధికారి వెంకట్రామిరెడ్డి,ఈవో పి ఆర్ డి పట్నాయక్, మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ చెన్నారాయుడు, వైస్ సర్పంచి రాజారెడ్డి సచివాలయ సిబ్బంది వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.




### సూర్య పాఠకులకు విజ్ఞప్తి

**సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.**

**9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.**

**అభిప్రాయాలు పంపదలిస్తే...**

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
**వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు**
**8074010854,9885404140**
**ఈ నెంబర్లకు సంప్రదించండి**


# విలేఖరులు కావలెను

**17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.**

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం, పెద్దమండ్యెం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్
**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుపు హర్షణీయం

**- వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడంపై,వీసీకే పార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ హర్షం ప్రకటించారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రలోభాలకు,బెదిరింపులకు లొంగకుండా ధైర్యంగా ఓట్లేసి కేసీఆర్ నియంతృత్వ పాలనను బొందబెట్టిన తెలంగాణ ఓటర్లకు అయన కృతజ్ఞతలు చెప్పారు.వీరోచితంగా పోరాడి తెలంగాణలో దొరల పాలనకు చరమగీతం పాడిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ,ప్రియాంకా గాంధీ,రేవంత్ రెడ్డి, భట్టివిక్రమార్కలకు అభినందనలు తెలియజేశారు.వీసీకే పార్టీ ఇండియా కూటమిలో భాగస్వామ్య పార్టీగా ఉన్నదని,తమ పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ తిరుమావళవన్ ఆదేశాల మేరకు వీసీకే పార్టీ తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ కమిటీలు తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్,సీపీఐ అభ్యర్థుల గెలుపుకు విస్తృతంగా ప్రచారం చేయడం జరిగిందని చెప్పారు.డబ్బులు పంచితే చాలు ప్రజలు క్యూ కట్టి ఓట్లు వేసేస్తారనుకొనే పార్టీలకు,తెలంగాణ ఎన్నికల ఫలితాలు చెంపపెట్టు లాంటి సమాధానం చెప్పాయన్నారు. తెలంగాణ లోని ఎస్సీ నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ తుడిచిపెట్టుకుపోయిందని,మం త్రులు కూడా ఘోరంగా ఓడిపోయారని తెలిపారు. తనను చూసే జనం ఓట్లేస్తున్నారు. ఏపీ ముఖ్యమంత్రి జగన్ కూడా కేసీఆర్ తరహాలోనే మంత్రులు,ఎమ్మెల్యేలను చేతగాని వాళ్ళుగా చేసి, సర్వం తానే అన్నట్లు వ్యవహరిస్తున్నారని,జగన్ తీరు మార్చుకోక పోతే అయనకూ కేసీఆర్ పరిస్థితి తప్పదని హెచ్చరించారు. తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తీవ్రమైన ప్రభావం చూపబోతోందని శివప్రసాద్ స్పష్టం చేశారు.

# కుల మతాలకు అతీతంగా అందరిని ఆదుకుంటున్నది వైఎస్ కుటుంబమే

**-బీటెక్ రవి చీకటి వ్యాపారాలు ఆంధ్ర రాష్ట్రమంతా తెలుసు**
**-పులివెందుల టిడిపి ఇన్ చార్జి బిటెక్ రవి వ్యాఖ్యలపై వైకాపా నాయకుల మండిపాటు**

**పులివెందుల మేజర్ న్యూస్:** కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్నది వైఎస్ కుటుంబమేనని, బీటెక్ రవి చీకటి వ్యాపారాలు ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు తెలుసునని వైఎస్ కుటుంబంపై బిటెక్ రవి చేసినటువంటి వ్యాఖ్యలపై వైకాపా నాయకులు మండిపడ్డారు. మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డిల ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో బీటెక్ రవి వ్యాఖ్యలను ఖండిస్తూ రాజకీయం కోసం భార్య , కొడుకు తో కూడా ప్రెస్ మీట్లు పెట్టించి అసత్యాలు పలికించే వాడు బిటెక్ బీటెక్ రవి అని అలాంటి వారిని ఏమంటారో నిన్న బిటెక్ రవి వాడిన పదాలైన లోఫర్ గాండు అనేవి తనను తానే ఆత్మ విమర్శ చేసుకోవాలని, బిజేపి ఎంపి సిఎం రమేష్ డైరెక్షన్ లో దురలవాట్ల తో దిగజారి పోతునందున ఫ్రస్టేషన్ లో రాయలేని వినలేని పదాలతో విమర్శలు చేస్తున్నారని, పులివెందులలో రేకుల గుడారం లాంటి ఆఫీసు పెడితే అరెస్ట్ చేయించి ఎన్ కౌంటర్ చేయించాల్సిన ధౌర్భాగ్యం వైసిపికి పట్టలేదని, అఫీసు పెట్టినంత మాత్రానా బిటెక్ రవి పెద్ద పుడింగి కాదని , నీ ఆకృత్యాలు కప్పి పుచ్చుకోవడానికే చంద్రబాబు దగ్గర మేహర్బాని పొందడానికే నీచపు ప్రెస్ మీట్ లు పెడుతున్నారని, వైసిపి నాయకులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని బిటెక్ రవి చూస్తున్నారని, మాకు సభ్యతా సంస్కారం ఉంది కాబట్టి బిటెక్ రవిలా అసభ్య పదజాలం ఉపయోగించలేమని, వైఎస్ కుటుంబం, సిఎం వైఎస్ జగన్ పై విమర్శలు చేస్తే నువ్వు హీరోకాక జీరో అవుతావని, చీకటి గదుల్లో బిటెక్ రవి చేసే చీకటి పనులు సింహాద్రిపురం ప్రజలకే కాదు నియోజకవర్గ ప్రజలందరికి తెలుసునని, పులివెందులను అభివృద్ధి చేసిందే వైఎస్ కుటుంబమని, 15 యేళ్ల అదికారంలో ఉన్న టిడిపి, ఎమ్మెల్సీగా ఉన్న బిటెక్ రవి పులివెందులకు ఎమి చెశారో చెప్పాలని, అసభ్య పదజాలంతో విమర్శలు చేస్తే మగాడు కాలేదని, టిడిపి, బిటెక్ రవి ఏనాడు ప్రజల గురించి పట్టించుకోలేదని, సిఎం వైఎస్ జగన్, ఎంపి అవినాష్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలతో ప్రజలను అదుకున్నారు, టిడిపి మాత్రం నీరుచెట్టూ లాంటి పథకాలతో ప్రజల్ని దోచుకున్నారు,ఎమ్మెల్సీగా బిటెక్ రవి పులివెందులకు చేసిందేమీ లేదని, ఇప్పటికైనా బిటెక్ రవి ప్రజల కోసం అలోచించడం అలవాటు చేసుకొని గౌరవంగా ఉంటే బాగుంటుందని లేదంటే జరగబొయే పరిణామాలకు బిటెక్ రవి బాధ్యత వహిస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ హాఫిజ్,కోడి రమణ, పార్నపల్లి కిషోర్,వైసీపీ నాయకులు రసూల్, డానియల్ బాబు,దాసరి చంద్ర మౌళి,రాజేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# మీ పోరాటానికి మా సంపూర్ణ మద్దతు

## సాయినాథ్ శర్మను కలిసి మద్దతు ప్రకటించిన వీఎన్‌పల్లె నాయకులు



**కమలాపురం మేజర్‌న్యూస్** : కమలాపురం నియోజకవర్గంలో రైతులు ప్రయోజనం కోసం మీరు చేస్తున్న పోరాటానికి మా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తు న్నామని వీరపనాయుని పల్లె మండలం సర్వరాజుపేట, గంగిరెడ్డిపల్లె, అనిమెల మిట్టమీద పల్లె గ్రామాల నాయకులు అన్నారు. కమలాపురంలో ఆదివారం సాయినాథ్ శర్మ కార్యాలయం వారు కలసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు శ్రేయస్సు కోసం నిస్వార్థంగా మీరు చేస్తున్నా పోరాటం నాయకులకు స్ఫూర్తి కావాలన్నారు. కరువు తో కష్టాలు పడుతున్న వీరపనాయుని పల్లె రైతాంగానికి అండగా ఉండడం తమకు ఎంతో ఉత్సాహం సంతోషం ఇస్తోందన్నారు మా మండలం లోని రైతుకోసం పోరాటం కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తాము శక్తీ వంచన లేకుండా కృషి చేస్తామన్నారు.. సాయినాథ్ శర్మ ను కలిసిన వారిలో సర్వరాజు పేట శ్రీనివాసులు రెడ్డి గంగిరెడ్డి గంగిరెడ్డి పల్లె రామమోహన్ రెడ్డి, మిట్టపల్లి కు చెందిన రామ సుబ్బారెడ్డి అనిమెల కు చెందిన రత్నాకర్ సుదర్శన్ శివా మురళి సస్తగిరి తదితరులు ఉన్నారు..

# విజయోత్సవ సంబరాలు

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి అన్వర్

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో విజయం సాధించిన సందర్భంగా పోరుమామిళ్ల పట్టణంలో, ఆ పార్టీ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ అన్వర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ పాలనతో విసిగి వేసారిన తెలంగాణ ప్రజలు, కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ప్రజల్లోకి బలంగా వెళ్లడం శుభపరిణామమని, కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తే అది ఖచ్చితంగా నెరవేరు స్తుందనిఆయనపేర్కొన్నారు.కాంగ్రెస్‌పార్టీతెలంగాణలో గెలుపుతో, ఆంధ్రప్రదేశ్ లో సైతం ఖాతా తెరిచే అవకాశాలు మెండుగా ఉన్నాయని, తెలంగాణ, కర్ణాటకలో మాదిరే ఆంధ్రప్రదేశ్ లో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే6గ్యారంటీలుఅమలుచేస్తామని ఆయన అన్నారు. కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు ముజాహిద్, సలీం, సోహెల్, అల్తామాష్ పాల్గొన్నారు.



# ఓటరు జాబితాను క్రమపద్ధతిలో రూపొందించాలి

## - టిడిపి నాయకులు ఆర్.జె.వెంకటేష్ డిమాండ్



**నిమ్మనపల్లె,మేజర్‌న్యూస్** : కేంద్ర ఎన్నికల సంఘం రెండు రోజులు పాటు ఓటరు జాబితా పరిశీలనకు అవకాశం కల్పించింది.ఇందులో భాగంగా నిమ్మనపల్లి మండలం,రాచవేటివారి పల్లికి సంబంధించిన బూతులు 1999,200 201 సంబంధించిన బూతులను ఓటరు లిస్టులను రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ మరియు బూత్ ఇంచార్జి శంకర పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ 201వ బూత్ కు సంబంధించి ఓటర్ జాబితాను ఎన్నికల కమిషన్ నిర్దేశించిన సూత్రాలకు అనుగుణంగా లేదని ఓటర్ లిస్టులో ఓట్లు క్రమపద్ధతిలో కాకుండా ఎక్కడబడితే అక్కడ ఉన్నాయని ఆరోపించారు.వాటిని ఊరు మరియు ఇంటి నెంబర్ల వారీగా సరిచేయాలని ఇదివరకే నిమ్మనపల్లి తహసిల్దార్ దృష్టికి తేవడం జరిగిందని,ఫారం-8 ద్వారావాటినిసరిచేస్తామనితహసిల్దార్‌తెలిపారన్నారు.దీనిపై 201 మాచిరెడ్డి గారి పల్లి బూత్ బిఎల్ఓకి వ్రాతమూలకంగా ఫిర్యాదు చేసి ముసాయిదా ఓటర్ లిస్టును సరిచేయాలని తెలియజేసినట్లు ఆయన వెల్లడించారు.

# జమ్మలమడుగులో కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు కు విజయోత్సవ సంబరాలు ఆదివారం ఘనంగా జరుపుకుంటున్న కాంగ్రెస్ నేతలు... జమ్మలమడుగు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, జమ్మలమడుగు నియోజకవర్గ కోఆర్డినేటర్ మంచాల పుష్పరాజు, జమ్మల మడుగు టౌన్ ప్రెసిడెంట్ పాదముతం రాజేష్, మైలవరం మండలం మహేష్ నాయుడు, పెద్దముడియం మండలం చెన్నకేశవరెడ్డి, ఎస్సీ సెల్ సంజయ్, బీసీ సెల్ ప్రవీణ్, కార్మిక సంఘం మెరుగు సుబ్బరాయుడు, డింపు, క్రిస్టఫర్, సాయి,మహేష్, రాముడు, జయకృష్ణ,రఘు,మధుపాల్గొనడం జరిగింది.



జమ్మలమడుగు లో కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు

# తెలంగాణలో కాంగ్రెస్ ఘనవిజయం

## జమ్మలమడుగు కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో ఆదివారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ గణ విజయం సాధించడంతో జమ్మలమడుగు నియోజక సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాముల బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు అనంతరం బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇంత మెజార్టీ తీసుకురావడం ప్రజల్లో అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకత చూపించిందని అన్నారు అలాగే వచ్చే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ గణ విజయం సాధించడానికి కాంగ్రెస్ నాయకులంతా ప్రజలు కు కావలసిన సౌకర్యాలు కల్పించి విభజన చట్టంలోని హామీలను నెరవేరుస్తామని అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు ముగ్గు చూపుతున్నారని ఆయన అన్నారు

# ఓటరు జాబితాలో అవకతవకలపై ఈసీ దృష్టి సారించాలి

## - జనసేన నాయకులు రాందాస్ చౌదరి డిమాండ్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఏపీ ఓటర్ జాబితాలో జరిగిన అవకతవకలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ దృష్టి సారించాలని జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి డిమాండ్ చేశారు.ఇందులో భాగంగా ఆదివారం పట్టణంలోని రవీంద్రనాథ్ ఠాగూర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు పరిశీలనలో బీఎల్ఓల సమక్షంలో ఓటరు జాబితాలో జరిగిన అవకతవకలపై రాందాస్ చౌదరి ఆధ్వర్యంలో జనసేన నాయకులు, కార్య కర్తలతో కలిసి పరిశీలించడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక బీఎల్ఓలు నిష్పక్షపాకంగా వ్యవహరించాలన్నారు.ఓటర్ జాబితాలో చాలా వరకు ఒక బూత్ నుండి మరొక బూత్ కి ఓటరుని మార్చడం చేశారని,ఇలా చేస్తే ఓటర్లు చాలా ఇబ్బంది పడుతారని వాటిని సరిచేయాలని సరిచేయని పక్షంలో ఎలక్షన్ కమిషన్ కి ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ రోజు తెలంగాణలో ఏవిధంగా బిఆర్ఎస్ పార్టీ పాతాళంలోకి వెళ్లి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందో,అదేతరహాలో ఏపీలో జనసేన - టీడీపీ సంయుక్తంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం రాయల్,టౌన్ ప్రెసిడెంట్ నాయని జగదీష్,రూరల్ మండల అధ్యక్షులు గ్రానైట్ బాబు,రెడ్డెమ్మ,ఐటీ విభాగ నాయకులు లక్ష్మినారాయణ, చంద్రశేఖర, కుమార్,నవాజ్,జవిలి మోహన్ కృష్ణ,లవన్న, ఆదినారాయణ, జనర్దన్,నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులు అనంతరాజుపేట సలాం మృతి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ, ఆదివారం తెల్లవారుజామున అనంతరాజంపేట వైఎస్ఆర్సిపి మైనారిటీ సీనియర్ నాయకులు సలాం మృతి చెందారు. ఆయన స్వగృహం నందు పార్థివదేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ సలాం మృతి పార్టీకు, వ్యక్తిగతంగా నాకు చాలా తీరని లోటు, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ క్లిష్ట పరిస్థి తులో కూడా పార్టీ కు విధేయుడుగా ఉన్నాడు.అటువంటి గొప్ప సినియర్ నాయకుడు మన మధ్యనలేడు అంటే నమ్మసఖ్యంగా లేదు అని, అంటూ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని ప్రభుత్వ విప్ శాసన సభ్యులు కొరముట్ల శ్రీనివాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులుకొల్లంగంగిరెడ్డి,జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి , వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్‌మెంబర్‌ముప్పాలహేమనవర్మ,ఓజిశ్రీనివాసులురెడ్డి, ముక్కా మధుసూదన్ రెడ్డి,ఎంపీటీసీ బండారు మల్లికార్జున అంజి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



# మూడు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో భాజపా ఘనవిజయం

## - మదనపల్లిలో అంబరాన్నంటిన సంబరాలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** దేశంలోని ఐదు రాష్ట్రాల కు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నాలుగు రాష్ట్రాల ఫలితాలు ఆదివారం వెలువడ్డాయి. ఇందులో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛతీష్ ఘడ్ రాష్ట్రాల్లో బీజేపీ ఘన విజయం సాధించింది.ఈ నేపథ్యంలో అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం, బెంగళూరు బస్టాండు సర్కిల్ నందు బీజేపీ సీనియర్ నాయకులు బర్నేపల్లె రవికుమార్ ఆధ్వ ర్యంలో పార్టీ నాయకులు విజయోత్సవ జరుపుకు న్నారు. ఇందులో భాగంగా భారీగా బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగాబీజేపీరాజంపేటజిల్లా ప్రధాన కార్యదర్శులు యల్లంపల్లె ప్రశాంత్, ఆకుల కృష్ణమూర్తిలు మాట్లాడుతూ దేశంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ఛతీసుఘడ్ సహా మూడు రాష్ట్రాల్లో బీజేపీ ఘన విజయం సాధించడం,ప్రధాని నరేంద్రమోడీ నాయ కత్వం పట్ల ప్రజలకున్న నమ్మకాన్ని తెలియజేస్తోంద"న్నారు.వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ మూడవసారి అధికారం చేపట్టడం తథ్యమని వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి అసెంబ్లీ కన్వీనర్ పి.భగ"వాన్ బీజేపీ,నాయకులు వర్మ,పూల నాగరాజు, బర్నేపల్లిరవికుమార్,డాక్టర్ జి.అజ్మతుల్లా ఖాన్, మధుసూదన్,ఓబీసీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎం.మక్కినేనివేణుగోపాల్,జిల్లానాయకులు బాల సుబ్రహ్మణ్యం యాదవ్,కోసూరి భవాని నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## చంద్రబాబు అవకాశం ఇస్తే కోడూరు నియోజకవర్గానికి పోటీ చేస్తా : గద్దె చంద్రశేఖర్ రావ్..



**కడప మేజర్ న్యూస్:**పార్టీ ఆదేశిస్తే ఉమ్మడి కడప జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లో పోటీ చేస్తానని న్యాయవాది గద్ద చంద్రశేఖర రావు అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీ అభ్యర్థి గా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ప్రస్తుతం కడప కేంద్రంలోని జిల్లా కోర్టులో న్యాయవాదిగా తన ప్రాక్టీసును చేస్తున్నానని తెలిపారు.ఒంటిమిట్ట మండలం చెర్లోపల్లి చెందిన వాడినని తెలిపారు పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో సోషియాలజీ పాఠ్యాంశాన్ని చదివి ఎస్వి యూనివర్సిటీలో ప్రథమసేనులో పట్ట అందుకున్నానని తెలిపారు. అలాగే న్యాయవాది వృత్తిని ప్రజలకు సేవ చేయాలనే సదుద్దేశంతో తన డిగ్రీ స్థాయి విద్యను నుండి 1998 లో జర్నలిస్టుగా ప్రముఖ దినపత్రికలో పని చేశానని తెలిపారు. పత్రిక ద్వారా అధికారుల దృష్టికి తీసుకుపోయానని తెలిపారు. తను ఎంచుకున్న వృత్తి అయిన న్యాయవాది గా జిల్లా కోర్టులో ప్రాక్టీస్ చేసుకుంటూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు వివిధ కేసులు పట్ల అవగాహన కల్పిస్తూ చైతన్యపరమైన సలహాలను సూచనలను అందించి వారికి ఉచిత సేవలు అందించడానికి కృషి చేస్తున్నానని తెలిపారు.ఈ క్రమంలో ఎస్సీ కులానికి చెందిన నేను 1991 సంవత్సరం నుంచి తెలుగుదేశం పార్టీ పట్ల ఆ పార్టీ అవలంబిస్తున్న విధివిధానాల పట్ల ప్రజలకు మేలు కోసం అమలు చేస్తున్న సంక్షేమలపట్ల అప్పటినుంచి తెలుగుదేశం పార్టీ పట్ల అభిమానాన్ని పుచ్చుకొని కార్యకర్తగా అభిమానిగా తను తెలుగుదేశం పార్టీ మద్దతుదారుడుగా నిలిచానని తెలిపారు.ఈ ఏడాది ఫిబ్రవరి మాసంలో నాలుగో తేదీన మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన న్యాయవాదుల సదస్సుకు జిల్లా కేంద్రం నుంచి సీనియర్ న్యాయవాదులతో పాటు నేను కూడా న్యాయవాదుల శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యానని తెలిపారు ఎస్సి కేటగిరికి సంబంధించిన రిజర్వుడు కాబడిన రైల్వే కోడూరు నుంచి తెలుగుదేశం పార్టీ తరపున తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చెయ్యాలి అనుకున్నానన్నారు.ఈ నేపథ్యంలో పార్టీ అవకాశం ఇస్తే రైల్వే కోడూరు నియోజకవర్గం నుంచి న్యాయవాది కోటా కింద జిల్లా నుంచి తను ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తా అన్నారు. టికెట్ కోసం కృషి చేస్తున్నారు. ఇటీవల యువకులం పాదయాత్ర కడపకు వచ్చినప్పుడు మా నాయకులు నారా లోకేష్ న్యాయవాదులతో సమావేశమయ్యారు. అప్పట్లో ఆయన న్యాయవాదులకు కూడా ఎన్నికల్లో పోటీ చేసేందుకు కోట తీసుకొస్తానని హామీ ఇచ్చారన్నారు ఆయన చెప్పిన మాట ప్రకారం న్యాయవాదుల కోటాలో ఉమ్మడి కడప జిల్లాకు ఎస్సీ అయిన నాకు అవకాశం దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విద్యుదాఘాతంతో కోతిపిల్ల మృతి..

**- వినాయక ఫౌండేషన్అంత్యక్రియలు..**



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** దువ్వూరు మండల పరిధిలోని పుల్లారెడ్డిపేట నందు ఉన్న హైస్కూల్లో కోతి పిల్ల మృతి విద్యుత్ షాక్ తో మృతిచెందగా శ్రీ వినాయక ఫౌండేషన్ చైర్మన్ డిటి గోపాలకృష్ణయ్య సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియ నిర్వహించారు . పుల్లారెడ్డిపేట పాఠశాల సమీపము నందు తల్లి కోతి, పిల్లకోతి, ఆడుకుంటూ పొరపాటున కరెంటుతీగ తగిలి అక్కడికక్కడే చనిపోయిన పిల్ల కోతి. విలవిలలాడిపోయిన తల్లికోతి, కోతిపిల్ల చనిపోయిన విషయాన్ని హైస్కూల్లో ఉన్న టీచర్లు శ్రీ వినాయక ఫౌండేషన్ వారికి తెలియజేయడంతో.. సమాచారం అందుకున్న శ్రీ వినాయక ఫౌండేషన్ చైర్మన్ డిటి గోపాలకృష్ణయ్య స్కూలు దగ్గరికి వెళ్లి అక్కడ ఉన్న కోతులన్నిటిని చెదరగొట్టి పిల్ల కోతి మృతదేహంను తీసుకొని దువ్వూరుసమీపంలో ఉన్న జాతీయ రహదారి ప్రక్కన హిందూ సాంప్రదాయ బద్ధంగా పిల్లకోతి కి అంత్యక్రియలుచేసి రుణం తీర్చుకోవడం జరిగింది.

## స్కూటర్ ఢీకొని విద్యార్థికి తీవ్ర గాయాలు

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** స్కూటర్ రెడ్డి కొన్ని విద్యార్థి తీవ్రంగా గాయపడ్డ సంఘటన ఆదివారం రాత్రి మదనపల్లి మండలంలోని సీటీఎంలో జరిగింది.. తాలూకా పోలీసుల కథనం మేరకు.. మండలంలోని కొత్త వారి పల్లికి చెందిన శేఖర్ కుమారుడు జగన్ 17 ఇంటర్ చదువుతున్నాడు. ఈ క్రమంలో జగన్ సొంత పని మీద బైకులో సిటిఎం కు వెళ్ళాడు. పని ముగించుకుని రాత్రి తిరిగి ఇంటికి వస్తుండగా నేతాజీ కాలనీ వద్ద ఎదురుగా వస్తున్న మరో బైకు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని 108 సిబ్బంది చికిత్స నిమిత్తం స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించగా డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించడంతో కోలుకుంటున్నాడు.



# మూడు రాష్ట్రాల్లో బిజెపి అఖండ విజయం

**-బాణ సంచార కాల్చి మిఠాయిలు పంచుకున్న బిజెపి నాయకుడు మైదుకూరు నియోజకవర్గ కన్వీనర్ బిజెపి నాయకులు మాచన్నూరు సుబ్బరాయుడు**



**మైదుకూరు మేజర్ న్యూస్:** మైదుకూరులోనిశ్రీకృష్ణదేవరాయలు రాయల కూడలి వద్ద భారతీయ జనతా పార్టీ బిజెపి నాయకులు మైదుకూరు నియోజకవర్గ కన్వీనర్ మాచన్నూరు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో రాజస్థాన్ మధ్యప్రదేశ్ ఛత్తీస్గఢ్ మూడు రాష్ట్రాల్లో బిజెపి అఖండ విజయం సాధించిన సందర్భంగా బాణ సంచార పేల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకోవడంజరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ మాచన్నూరు సుబ్బరాయుడు మాట్లాడుతూమూడు రాష్ట్రాల్లో ఎటువంటి ఉచిత పథకాలు ప్రవేశపెట్టకుండా అఖండ మెజారిటీతో గెలుపొందిన బిజెపి నీ గెలిపించి మోడీ గారి నాయకత్వాన్ని ప్రజలంతా నమ్మరని ప్రజల్లో భారతీయ జనతా పార్టీ బిజెపి నరేంద్ర మోడీ గారి పాలన కోరుకుంటుందని ఇప్పటికైనా ప్రజలు యువతరం తెలుసుకోవాలని కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అనేక పథకాలు ప్రజల్లోకి వెళుతున్న రాష్ట్రంలో మాత్రం ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వాల విషయాలను ప్రజలకు ఎక్కడ తెలియనివ్వకుండా రాష్ట్రముద్ర వేసుకొని కేంద్రం 70% ప్రజలకు ఖర్చు పెడితే 30% రాష్ట్ర ప్రభుత్వంది ఉంటుందన కేంద్రం ఏమి చేయలేదన్నట్లుగా ప్రజలను మభ్య పెట్టే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని రైతులకు కిసాన్ పథకాల నుండి సబ్సిడీల వరకు సుకన్య పథకాల నుండి మహిళలకు అండగా గృహ నిర్మాణానికి సంబంధించిన అనేక పథకాల ప్రజలు లబ్ధి పొందుతున్నారని గరీబ్ కళ్యాణ్ యోజన కింద ప్రతి పేదవానికి ఐదు కిలోల బియ్యం ఉచితంగా ఉందని ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యం కింద ఐదు లక్షల రూపాయలు కరోనా టైంలో రెండు ఇంజక్షన్లు రైతులకు గిట్టుబాటు ధర మరియు 2000 రూపాయలతో మూడుసార్లు ఇవ్వడం జరిగిందని సిసి రోడ్లు డ్రైనింగ్ వ్యవస్థ కరెంటు వ్యవస్థ మంచినీటి వ్యవస్థ ఆర్మీ నావి వాయు సేన కట్టుదిద్దమైన రక్షణ వలయాన్ని ప్రధాని ఏర్పాటు చేయడం జరిగిందని స్వదేశంలోనే మందు పాత్రలు తయారు చేసుకోవడం ఇతర దేశాలకు అందించడం అది బిజెపి తోనే సాధ్యమైందని ప్రజలంతా బిజెపి పై నమ్మకంతో స్వాగతం పలుకుతున్నారని ఇప్పటికైనా ప్రజలు గమనించి భారతీయ జనతా పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైదుకూరు బిజెపి నాయకులు మాజీ జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి, బిపి ప్రతాప్ రెడ్డి ,చంద్రశేఖర్ ,గుర్రప్ప, రామకృష్ణ, రఘునాథ్ రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భజన సంకీర్తనలు కోలాటం మధ్య సాగిన శోభాయాత్ర




**రాజుపాళెమేజర్ న్యూస్:** అయోధ్య శ్రీరాముని వద్ద పూజించిన అక్షింతలను ఆదివారం సాయంత్రం మండల కేంద్రమైన రాజుపాళెంలోని శ్రీ కోదండ రామాలయం వద్దకు తీసుకువచ్చారు .విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్ర లో పెద్ద ఎత్తున బాణాసంచా పేలుస్తూ భజన సంకీర్తనలు మహిళల కోలాటాల మధ్య అత్యంత వైభవంగా సాగింది. అయోధ్య శ్రీరాముని అక్షింతల శోభాయాత్రలో పాల్గొనేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ప్రస్తుతం శ్రీ కోదండ రామాలయంలో ఈ అక్షింతలను ఉంచి ఆ తర్వాత మండలంలో ప్రతి ఇంటికి ఈ అక్షింతలను పంపిణీ చేస్తామని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు నాగర్జునరావు తెలిపారు. అలాగే ప్రొద్దుటూరు నుంచి మండల కేంద్రమైన రాజుపాళెంగ్రామానికి అయోధ్య శ్రీరాముని అక్షింతలను తీసుకు వస్తున్న వాహనానికి కొర్రపాడు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు ముదిరెడ్డి పల్లె సంజీవరెడ్డి శ్రీరాముని అక్షింతల శోభాయాత్రలో పాల్గొన్న భక్తులకు ఆయన ఇంటి వద్ద అల్పాహారం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సంఘటన కార్యదర్శి మల్లికార్జున రావు బికేఎస్ జిల్లా అధ్యక్షులు ఉమ్మడి సహదేవరెడ్డి శ్రీరాముని సేవకులు వేమనారాయణ ,తులసీ ఈశ్వర రెడ్డి, చంద్ర ఓబుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుకు అడ్డంగా కూలిన భారీ వృక్షం

**చిట్వేలి మేజర్ న్యూస్:**అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం మండల కేంద్రంలోని భారీ వర్షాలకుకు జిల్లా కలెక్టర్ అధికారులను అనునిత్యం అప్రమత్తం చేస్తూ ఉంటే చిట్వేలి మండల అధికారులు నిత్యం పర్యవేక్షిస్తున్నారు భారీ తుఫాను ప్రభావంగా కుడుస్తున్న వర్షాలకు గాలికి పాత చర్చికి దగ్గరలో వినాయక హొటల్ దగ్గర ఉన్న వృక్షము రోడ్డుకు అడ్డంగా పడడం వల్ల ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలిగింది వెంటనే అప్రమత్తమైన అధికారులు భారీ వృక్షాన్ని తొలగించే పను లలోలు నిమగ్నమయ్యారు రోడ్ల భవనాల శాఖ వారిని హెచ్చరిస్తూ ఉన్న నిమ్మకు నీరు ఎత్తు ఉండడం వల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయిన ఒకవేళ అక్కడ నిత్యం జనసంచారం ఉన్న ప్రాంతము భారీ వెహికల్స్ ఉన్న ప్రజల ఉన్న తీవ్ర నష్టం జరిగేది దురదృష్టవాసితు ఎలాంటి నష్టం జరగలేదు దానికి దగ్గరలో పూర్తిగా ఎండిపోయి సంవత్సరము నుంచి చెట్టు ఉన్నా కూడా రోడ్ల భవనాల శాఖఅధికారులు పత్రికల్లో వార్తలు వస్తున్నా పట్టించుకోకపోవడం చాలా దారుణమని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు ఏది ఏమైనాప్పటికీ ప్రజా సమస్యల పట్ల స్పందించాల్సిన అధికారులు సమస్యలు వారి దృష్టికి వచ్చినప్పుడు తక్షణమే స్పందించాల్సిన బాధ్యత వారిపైనే ఉంటుంది చిట్వేలి కొంతమంది ఉన్నతాధికారులకు సమస్యలను పూర్తిగా పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి పక్కనే ఉన్న ఎండిపోయిన భారీ వృక్షాన్ని వెంటనే తొలగించాలని ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు

